RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

సంపుటి 9 • సంచిక 7 • అక్టోబర్ 2026 • వెల రూ.18/-

# తేటతెలుపు

తెలుగు మాసపత్రిక

## భావనలు



## పరిపూర్ణ సంపద

ప్రత్యేక సంచిక


RAMRAJ
COTTON
CULTURE OF INDIA
SWAMY
VASTRA SET

RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

మీ అవసరాలకు తగిన
సంపదను
ఋజువర్తనతో సంపాయించి
ఉత్సాహవంతమైన జీవితం కోసం
మిగతా సంపదలను కూడ అందుకుని
సంతృప్తికరమైన
సుసంపన్నమైన జీవితాన్ని జీవించేందుకు
మార్గనిర్దేశం చేస్తోన్న



# పరిపూర్ణ సంపద

## ప్రత్యేక సంచిక

అనే ఉపయుక్తమైన పుస్తకాన్ని మీకు అందించడాన్ని
గౌరవప్రదంగా భావిస్తున్నాము.

# గౌరవనీయులకు...

నమస్కారం.

'సంపద'అంటే డబ్బు, ఆస్తులు అంటూ తక్కువ అర్థంతో అవగతం చేసుకుంటున్నాము. ఐశ్వర్యవంతుడు అంటే 'డబ్బులు బాగా అధికంగానున్న వ్యక్తి'అనే అర్థం కాదు. అతడిని ధనవంతుడు అని చెప్పొచ్చు. డబ్బులను తేలిగ్గా సంపాయించడమనేది అతనికి బాగా తెలుసు. అదేసమయంలో సదరు ధనవంతునికి, తన దగ్గరున్న డబ్బులను అర్థవంతంగా ఏవిధంగా ఖర్చు చేయాలనే విషయం గురించి స్పష్టత ఉండాలి.

కొన్ని సంవత్సరాలకు ముందు ఒక దినపత్రికలో చదివిన ఒక వార్త నేటికీ మనస్సులో బలంగా ముద్రితమైవుంది. ఒక చిన్న పట్టణములో ఒకతను పువ్వులకొట్టును నిర్వహిస్తున్నాడు. ఆ చుట్టుప్రక్కలనున్న గ్రామాలకు చెందిన ప్రజలు పువ్వులు, పువ్వులదండలు అంటూ ఏవైనప్పటికీ, అతని కొట్టుకు వచ్చి కొనుక్కుని వెళ్తుంటారు. వాడకందారులతో హృదయపూర్వకంగా మాట్లాడుతుండటం వలన, ఆ పువ్వులకొట్టు నష్టమేమీ లేకుండా లాభాలతో నడుస్తోంది.

ఆ కొట్టును కాదనుకుంటే, వాడకందారులు రెండు లేక మూడు గంటలపాటు పయనించి, ఒక పెద్ద నగరానికి వెళ్ళినప్పుడే పువ్వుల దండలు మొదలైనవి కొనుక్కునేందుకు కుదురుతుంటుంది.

ఒకసారి బంధువుల ఇంట్లో ఎదురైన దుఃఖం విషయమై పొరుగూరుకు వెళ్ళడంతో, రెండు రోజులపాటు తన పువ్వులకొట్టుకు సెలవును ప్రకటించాడు ఆ కొట్టు యజమాని. తిరిగి ఇంటికి చేరిన పిదప మూడవరోజున కొట్టును తెరిచాడు. ప్రక్కనున్న గ్రామానికి చెందిన ఒక వాడకందారుడు, అతని దగ్గరకు వచ్చి వేదనాభరిత స్వరంతో సంభాషించాడు.

రాత్రిపూట ఆ వాడకందారుని తండ్రి అకస్మాత్తుగా మరణించాడు. చనిపోయిన వ్యక్తి శరీరానికి వెనువెంటనే పువ్వుల దండను వేయాలి. రాత్రి పదిగంటలపైన ఒక్క బస్సు కూడ అటువైపుకు రావడమనేది జరుగదు. ఈ పువ్వులకొట్టు మూయబడివుంది. అందువలన ఉదయాన్నే మొదటి బస్సు రాగానే, ప్రక్కనున్న నగరానికి వెళ్ళి, పువ్వులదండ తీసుకుని వచ్చి తండ్రి శరీరానికి అలంకరించడం జరిగింది. చనిపోయిన తన తండ్రి శరీరానికి పువ్వులదండను వేయలేకపోయిన వేదనను, ఆ పువ్వులకొట్టు యజమానితో పంచుకున్నాడు సదరు వాడకందారుడు.

ఆరోజు రాత్రంతా పువ్వులకొట్టు యజమానికి నిద్రపట్టలేదు. చుట్టుప్రక్కలనున్న గ్రామాల నుంచి ఎంతోమంది వాడకందారులు తనపైనున్న నమ్మకంతో అంగడికి వస్తున్నారు. వారికి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వాటిని నెరవేర్చే బాధ్యత తనదేనని అతను భావించాడు. అందుకోసం ఆ కుగ్రామంలో 24 గంటలూ కొట్టును తెరిచివుంచేందుకు కుదరదు.

విశేష సందర్భాలలో అధికపక్షం రోజుకు 500 రూపాయలను సంపాయించే చిరువ్యాపారి అతను. తన బాధ్యతను అవగతం చేసుకున్న అతను, కొట్టును మూసివేస్తున్నప్పుడు రోజూ రెండు పువ్వుల దండలను బయట వ్రేలాడదీసి వెళ్ళడం మొదలుపెట్టాడు. చుట్టుప్రక్కలనున్నగ్రామాలలో మరణంసంభవించినట్లయితే,ఎవరైనాసరే ఆ కొట్టుకు వచ్చి పువ్వులదండలను ఉచితంగా తీసుకెళ్ళవచ్చు.

ఒకరోజుకు 500 రూపాయలు సంపాయిస్తుండే ఒకతను నూరు రూపాయల ధరతోనున్న పువ్వుల దండలను రోజూ ఉచితముగా అందించడమనేది పరిశీలించినప్పుడు, ఆయనే ఎంతో గొప్ప ధనవంతుడు. ఆయన దగ్గరనున్న సంపద అనేది పరిపూర్ణ సంపద.

రోజూ నూరు రూపాయలను పొదుపు చేసి జీవితములో పొందే సంతోషానందాలకంటే, నూరు రూపాయలను ఇష్టపూర్వకంగా ఖర్చు చేస్తూ పొందే ఆనందం అపరిమితమైనది. డబ్బులను సంపాయించే



మార్గాలను బోధించేందుకు పలువిధాలైన పాఠాలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. ‘తక్కువ కాలంలో కోటీశ్వరునిగా మారిపోవచ్చు’ అంటూ బోధించేందుకు ప్రత్యేక శిక్షణ తరగతులు మొదలయ్యాయి. సంపదను ప్రోగుచేయడానికంటే, ఇష్టపూర్వకంగా ఖర్చు చేయడాన్ని తెలిసినవారే నిరంతర ఐశ్వర్యవంతులు. లక్ష్యం లేని కార్యనిర్వహణ దిక్కూదిశ తెలియకుండా అవస్థలు పెడుతుంటుంది.

తన దగ్గరున్న డబ్బులతో పుస్తకాన్ని కొని చదివి, తను పురోభివృద్ధిని పొందాలనే భావన తలెత్తాలి. మన దగ్గరున్న డబ్బులు కష్టాలలోనున్నవారికి సాయపడుతుండాలి. మన అవసరాలకు పిదప, దానం చేయాలనే మానసికస్థితిని కలిగివుండటమనేది అత్యంతావశ్యకం. నిలిచిపోయిన నీటితో అధికమైన ప్రమాదం, రోగాలు వ్యాప్తిచెందుతుంటాయి. నీటి ప్రవాహమే నీళ్ళను స్వచ్ఛంగా మార్చేస్తుంటుంది. మంచి ఫలితాలను అందిస్తుంటుంది. ఒక నది, తను ప్రవహిస్తోన్న ప్రాంతాలన్నిటినీ సస్యశ్యామలంగా మార్చేస్తుంటుంది. అదేవిధంగా మన దగ్గరున్న సంపద కూడ అచేతనంగా ఉండిపోకుండా మంచి ఫలితాలను పొందుతుండాలి.

గ్రామానికి మధ్యలోనున్న ఒక పెద్ద వృక్షం యొక్క ఫలితం, కొన్ని వందల పక్షులు గూడులు కట్టుకుని నివసించేందుకు, తీయనైన పండ్లను అందిస్తూ ఆకలి తీర్చడమే. పక్షులు వచ్చి బస చేయని వృక్షం యొక్క పండ్లు రుచిగా ఉండవు. వాటి రుచి పరిపూర్ణంగా ఉండదు. ఒక్కొక్క సృష్టికి ఒక్కొక్క లక్ష్యాన్ని ప్రకృతిమాత నిర్ణయిస్తుంటుంది. డబ్బులు మాత్రమే సంపద కాదు. మనలోనున్న మంచి విషయాలన్నీ సంపదే. ‘ఆరోగ్యమే మహాభాగ్యం’అనేది మనం ప్రత్యక్షంగా గ్రహించిన నిజం. మన ఆరోగ్యానికి సరిసమమైన సంపద వేరొకటి లేదు.

వివాహ సమయంలో పెద్దలు, వధూవరులను దీవిస్తున్నప్పుడు అక్షింతలు చల్లుతూ, ‘షోడశ (పదహారు ) సంపదలతో వర్ధిల్లుదురు గాక’అంటూ ఆశీర్వదిస్తుంటారు. చదువు, జ్ఞానం, ఆయుష్షు, శక్తి, యౌవ్వనం, ధైర్యం, గౌరవం, బంగారం, సంపద, కీర్తి, స్థలం, మంచి సంతానం, నమ్మకం, ఆరోగ్యం, ప్రయత్నం, విజయం అంటూ 16 విధాలైన సంపదలను మన పెద్దలు పేర్కొన్నారు. ఇవన్నీ కలిగినవారు పరిపూర్ణ సంపదను పొందినట్లుగా అర్థం.

మానసిక తృప్తిని అందించే సంపదనే ‘పరిపూర్ణ సంపద’అని చెబుతుంటారు. రామ్‌రాజ్ కాటన్ సంస్థ, వాణిజ్యాన్ని అభివృద్ధి పరచడంలో చూపించే అదేవిధమైన శ్రద్ధాభక్తులు, సామాజిక సేవల విషయంలోనూ చూపిస్తోంది. సంవత్సరంలో సంస్థ అభివృద్ధి చెందిన విషయాన్ని ‘సంవత్సర ఆదాయం ఎంత పొందగలిగాము’అనేవిధంగా నేను చూడటం లేదు. ‘రామ్‌రాజ్ కాటన్ సంస్థ ఎంతమందికి ఉద్యోగావకాశాలను కల్పిస్తోంది, ఎంతమంది చేనేత కార్మికుల కుటుంబాలకు సంతోషానందాలను చేరవేస్తోంది, ఎన్నివిధాలైన సామాజిక



The Culturepreneur



పురోభివృద్ధి పనులలో పాలుపంచుకుంటోంది’అనేవే అభివృద్ధికి సంబంధించిన అత్యంతావశ్యక విషయాలు. ‘సంస్థ యొక్క అభివృద్ధి అనేది ఎంతమంది జీవితాలలో మార్పును ఏర్పరిచినదనే విషయాన్ని అనుసరించే అంచనా వేయాలి’అంటూ సంస్థలో విధులను నిర్వహిస్తోన్న ఉద్యోగులకు నొక్కి చెబుతుంటాను. ఎదుటివారిని సంతోషపరిచి, సంతోషించడమే జీవితం యొక్క పరమార్థం. అదే పరిపూర్ణ సంపద. సదరు పరిపూర్ణ సంపదను మనసారా పొందుదాం. శారీరక ఆరోగ్యం, దీర్ఘాయుష్షు, నిండుసంపద, గౌరవమర్యాదలు, ఉన్నత విద్యను అందుకుని పరిపూర్ణ జీవితాన్ని జీవించుదాం.

**గురుకృప**

**సర్వేజనా సుఖినోభవంతు!**

**కె.ఆర్.నాగరాజన్**

**వ్యవస్థాపకులు – రామ్‌రాజ్ కాటన్**

# పరిపూర్ణ సంపద ఏది?

ఒక రైతు ఇంటిముందు ఒకతను భిక్ష అడుగుతూ నిలబడ్డాడు. అదేసమయంలో తన భార్య ఆప్యాయతతో వడ్డిస్తుండగా, ఆ రైతు ఇంట్లో కూర్చుని భోజనం చేయసాగాడు. ఆ దృశ్యాన్ని చూసిన భిక్షకునికి వ్యథాభరితంగా అనిపించింది. 'ఈ రైతుకు ఇంట్లో ఆప్యాయముగా అన్నం వడ్డిస్తున్నారు. మనం మాత్రము రోజంతా వీధుల్లో తిరుగాడుతూ కడుపు నింపుకోవడం కోసం భిక్ష అడగవలసి వస్తోంది' అని ఆలోచించసాగాడు.

భోజనాన్ని ముగించిన రైతు అంగడి వీధికి వెళ్ళాడు. తన పొలములో నాట్లు వేయించడానికి ఒక వడ్డీ వ్యాపారి దగ్గర అప్పు తీసుకున్నాడు. వడ్డీ వ్యాపారి తన ఇనుము లాకర్ నుంచి డబ్బులను తీసి రైతుకు అందించాడు. ఇంటికి బయలుదేరిన రైతు, 'మనం ఎంతగా కష్టించినప్పటికీ, చేతిలో చిల్లిగవ్వ మిగలడం లేదు. ఇతను లాకర్ నిండుగా డబ్బులను పెట్టుకుని వున్నాడే?' అనే విచారభావనలో మునిగిపోయాడు.

సదరు వడ్డీ వ్యాపారి ఒక పారిశ్రామికవేత్త దగ్గర తక్కువ వడ్డీకి డబ్బులను తీసుకుని వడ్డీ వ్యాపారం చేయసాగాడు. ఆయనకు ఈనెల వడ్డీని చెల్లించేందుకు వెళ్ళాడు. పారిశ్రామికవేత్తకు వడ్డీ డబ్బులను ఇచ్చినప్పుడు, 'ఈ మనిషి కూర్చున్నచోటే ఎటువంటి రిస్క్ లేకుండా కోట్ల లెక్కన సంపాయిస్తున్నాడే?' అని ఆ వడ్డీ వ్యాపారి భావించాడు.

ఆ సమయంలో పారిశ్రామికవేత్త ఆందోళనాభరితుడైయున్నాడు. ఆయన పెట్టుబడి పెట్టిన పరిశ్రమలో లక్షల లెక్కన నష్టం ఏర్పడినట్లుగా అప్పుడే సమాచారం అందింది. 'ఏం చేయాలి?' అనుకుంటూ సందిగ్ధతతో అతను కిటికీలోనుంచి బయటకు చూసినప్పుడు, భిక్షకుడు అక్కడున్న ఒక వీధికుక్కతో ఆడుతూ, నవ్వుతుండటం కనిపించింది. 'భిక్షమెత్తుతూ జీవిస్తోన్న ఇతను ఇంత సంతోషంగా ఉన్నాడే! మనకు మాత్రం ఎందుకు ఇన్నిన్ని కష్టాలు?' అనుకుంటూ సదరు పారిశ్రామికవేత్త వేదనలో మునిగిపోయాడు.

ఈవిధంగానే ఇతరులు తృప్తికరమైన జీవితాన్ని జీవిస్తున్నట్లుగా భావిస్తూ, పలువురు తమ మానసిక ప్రశాంతతను కోల్పోతున్నారు. వాస్తవానికి పరిపూర్ణ సంపదను పొందడమనేది ఎలాగ?!

- ఎండాకాలంలో ఎండలు సెగలు కక్కిస్తుంటాయి, శీతాకాలములో చలి వణికిస్తుంటుంది, వర్షాకాలములో ఎటుచూసినా తడిగా ఉంటుంటుంది. ఏది నిరంతరం కాదు. ఋతువులు మారుతూనే వుంటాయి. జీవితములో కూడ ఈవిధముగా మార్పులు ఏర్పడుతుంటాయి. పలువిధాలైన మంచి తరుణాలు వస్తాయి, వరుసగా మంచి ఫలితాలు అందుతుంటాయి. అకస్మాత్తుగా ఏదో ఒకటి దారుణముగా జరిగినప్పుడు కృంగిపోకూడదు. ఉద్యోగంలో ఏదైనా ఒత్తిడి, వ్యాపారములో ఏదో ఒక స్తబ్దత, పరిశ్రమలో ఏదైనా వెనుకడుగు, ఏది



ఎదురైనప్పటికీ అదొక ఋతువుల మార్పు వంటిదే! 'ఈ స్థితి తప్పకుండా మారుతుంది, మంచిదే జరుగుతుంది'అని విశ్వసించినట్లయితే, మీ దగ్గర పరిపూర్ణ సంపద ఉన్నట్లుగా లెక్క!

● 'మార్పు ఒక్కటే మారనిది'అని అంటుంటారు. మీ కళ్ళెదుటే మీ యొక్క వీధి రూపు మారుతుంటుంది. గ్రామాలు, నగరాలుగా మారిపోతున్నాయి, మీ ఇంట్లోనున్న వస్తువులు కూడ మారుతోన్న కాలానికి తగినవిధముగా మారుతూనేవుంటాయి. కొన్ని మార్పులు నిదానంగా జరుగుతుంటాయి. కొన్ని వేగాతివేగముగా జరుగుతూ ఉంటాయి. మార్పు అనేది జీవితములో ఒక భాగం. అర్థవంతమైన పురోగతిని పొందాలని కోరుకున్నట్లయితే, మీరు మార్పును స్వీకరించక తప్పదు. మీరు ఇష్టపడినప్పటికీ, ఇష్టపడకపోయినప్పటికీ మార్పులు ఏర్పడుతూనేవుంటాయి. మార్పును మీరు స్వీకరించకపోయినట్లయితే, అది అక్కడ్నుంచి మిమ్మల్ని మార్చేస్తుంటుంది. ఇదే యదార్థం. కాబట్టి మార్పులను స్వీకరించేందుకు సిద్ధంగా ఉండండి. మార్పులలో ఒక భాగంగా ఉండండి. మీ యొక్క పురోభివృద్ధికి తగిన గుర్తింపు అదే. ఏమాత్రం మార్పులులేనిచోట మీరు ఉన్నట్లయితే, నిస్తేజంగా ఉన్నట్లుగా అర్థం.

● మనం అంగళ్ళలో చూస్తుండే ఒక్కొక్క వస్తువుపై ఒక ధర వ్రాసిపెట్టినట్లుగా, ఈ ప్రపంచము ఒక్కొక్క మనిషికి ఒక విలువను గుర్తింపుగా పెడుతుంటుంది. అది మీ దగ్గరున్న సంపదో, చదువో, మీరు సాధించిన విజయాలను అనుసరించి అంచనా వేయబడటం లేదు. మీరు ఏ రంగములో ఉన్నప్పటికీ, అందులో తగిన శిక్షణ పొందుతూ, వ్యక్తిగతముగా సాధించిన పురోభివృద్ధిని అనుసరించే అంచనా వేయబడుతుంటారు. మెరుగుపెట్టేంతవరకు ఒక వజ్రాన్ని ఒక బొగ్గుముక్కలాగానే భావిస్తుంటారు. మీరు ఒక రంగంలో విలువైన వ్యక్తి అనే విషయాన్ని నిరూపించినట్లయితే, ఆ తరువాత డబ్బులకోసం పరుగులు పెట్టాల్సిన అవసరం ఉండదు. డబ్బులు మిమ్మల్ని తరుముకుంటూ వస్తుంటాయి.

● దేనిని చేసినప్పటికీ, ఆసక్తితో చేస్తుండేవారే అందులో విజయాన్ని సాధిస్తుంటారు. వారు, తమ యొక్క నిరంతర కృషితో మానసికతృప్తిని పొందుతుంటారు. పరిపూర్ణ సంపద వారిని వెదుక్కుంటూ వస్తుంటుంది. ఈ ప్రపంచంలో మనుషులు సాధించిన అత్యంత గొప్ప విజయాలన్నీ వారి యొక్క ఆసక్తి వలన లభించినవే. మనం ప్రస్తుతం ఉపయోగిస్తోన్న పలు ఆధునిక ఆవిష్కరణలు, ఆసక్తితో శాస్త్రవేత్తలు రూపొందించినవే. మనం ఇష్టపడుతుండే అత్యుత్తమ పాటలు, ఆసక్తితో సంగీత కళాకారులు రూపొందించినవే. ఒక్కొక్క విజేత యొక్క సాధనలో అతని యొక్క ఆసక్తి కలగలసిపోయి ఉంటుంటుంది. ఆసక్తి అనేది అత్యంత విలువైనది. సమస్యలను, అపజయాలను ఎదుర్కొని, ఈ ప్రయత్నం నుంచి ప్రక్కకు తొలగిపోదామా అనే ఆలోచన మనస్సులో తలెత్తుతున్నప్పుడు, ఆసక్తే ప్రక్కబలముగా ఉంటూ ముందుకు నడిపిస్తుంటుంది.



● జీవితంలో క్లిష్టమైన పరిస్థితులను, సమస్యలను ఎదుర్కొనేందుకు వెనక్కి తగ్గవద్దు. అవే మనలను స్వచ్ఛమైన బంగారంలాగ మార్చేస్తుంటాయి. ఉవ్వెత్తున ఎగిసెగిసిపడుతుండే సముద్రపు అలలను ఎదుర్కొంటూ పడవను నడుపుకుంటూ ముందుకెళ్ళినప్పుడే ఒకతను చేపలు పట్టుకునేందుకు కుదురుతుంది. తీరాలను తాకుతూ వేగాతివేగంగా ప్రవహిస్తుండే నదిని అదుపులో పెట్టడాన్ని తెలిసినవారే, ఆ నదికి అడ్డంగా ఆనకట్టను నిర్మించేందుకు కుదురుతుంది. వ్యథాభరితమైన ఒక సమస్యను దాటిన ఒకరికి, ఆ తరువాత అదేవిధమైన సమస్య చాలా సాధారణంగా అనిపిస్తుంటుంది. అటువంటి మానసిక బలాన్ని మనకు, మనం ఎదుర్కొంటుండే సమస్యలే అందిస్తాయి.

● అంతరిక్షంలో దూసుకెళ్తుండే రాకెట్‌కు ఒక లక్ష్యం ఉంటుంది. అది, తను మోసుకెళ్తుండే ఉపగ్రహాన్ని అంతరిక్షంలో స్థిరంగా నిలబెడుతుంటుంది. ఆవిధంగా మీ జీవితం యొక్క లక్ష్యం ఏమిటి, అర్థం ఏమిటనే విషయాలను గురించి ఆలోచించండి. అది మిమ్మల్ని జీవితములో దేనిని ప్రధానంగా భావించాలనే విషయాన్ని తీర్మానించేవిధముగా చేస్తుంది. అందుకు తగిన పథక రచనలను చేసేందుకు కుదురుతుంటుంది. ఇంతకాలంపాటు వాయిదా వేసిన పనులను వేగముగా ముగింపజేస్తుంటుంది. అడ్డంకులను దాటుకుని పురోగమనంవైపుకు నడిపిస్తుంటుంది. దృఢచిత్తంతో ప్రయత్నించేవిధంగా ప్రోత్సహిస్తూ, మీరు అభివృద్ధిని సాధించేవిధంగా తోడ్పడుతుంటుంది. ●

# అది కూడ పెరుగుతుండాలి!

పలువురు తమ ఆదాయం పెరుగుతున్నప్పుడు ఖర్చులను కూడ అధికంగా చేస్తుంటారు. అప్పటివరకు ద్విచక్రవాహనంపై వెళ్తోన్న వ్యక్తికి కారును కొనుక్కోవాలని అనిపిస్తుంటుంది. అధికమైన అద్దెను చెల్లిస్తూ ఒక పెద్ద ఇంట్లో నివసించాలని అనిపిస్తుంటుంది. ఒక్కొక్క వారాంతంలో ఎక్కడికైనా యాత్రకు వెళ్ళాలని భావిస్తుంటారు.

అయితే, ఆర్థిక నిపుణులు చెబుతోన్న సలహా ఏమిటో తెలుసా? మీ యొక్క ఆదాయము పెరుగుతోన్న ఒక్కొక్క సందర్భములో మీ పొదుపు, పెట్టుబడి కూడ అందుకు తగినవిధంగా పెరుగుతుండాలి. ఆడంబర ఖర్చులను వదిలేసి, ఈవిధంగా పొదుపు చేయడమనేది ఆ సమయంలో కష్టంగా అనిపించవచ్చు. పొదుపు చేయడం కష్టమైన విషయమే. అయితే ఆవిధంగా పొదుపు చేసినప్పుడే ఆర్థికాభివృద్ధి లభిస్తుంటుంది.



# సౌకర్యమూ, పేదరికమూ!

- మీకు అప్పు ఉన్నట్లయితే, మీరొక నిరుపేద. ఆస్తులు ఉన్నట్లయితే, మీరొక అదృష్టవంతులు. డబ్బులు ఉన్నట్లయితే, మీరొక సంపన్నులు. జీవితంలో ప్రశాంతత ఉన్నట్లయితే, మీరొక ఐశ్వర్యవంతులు. మీకు మానసికతృప్తి ఉన్నట్లయితే, మీకంటే సౌకర్యవంతులు వేరెవ్వరూ లేరు.
- మీరు ఈర్ష్యపడుతున్నట్లయితే, మీరొక నిరుపేద. నమ్మకం ఉన్నట్లయితే, మీరొక అదృష్టవంతులు. సంతోషానందాలతో ఉన్నట్లయితే, మీరొక సంపన్నులు. ఇతరులకు సాయం చేసినట్లయితే, మీరొక ఐశ్వర్యవంతులు. మనస్సులో ఆప్యాయత, అనురాగం ఉన్నట్లయితే, మీకంటే సౌకర్యవంతులు వేరెవ్వరూ లేరు.
- మీరు ఏదీ తెలియనివిధంగా ఉన్నట్లయితే, మీరొక నిరుపేద. చదువుకున్నట్లయితే, మీరొక అదృష్టవంతులు. దేనినైనా అవగతం చేసుకున్నట్లయితే, మీరొక సంపన్నులు. దేనినైనా స్పష్టంగా గ్రహించగలిగే తెలివితేటలు ఉన్నట్లయితే, మీరొక ఐశ్వర్యవంతులు. మంచిచెడులను అవగతం చేసుకుని భవిష్యత్తుకోసం పథక రచన చేసే జ్ఞానం ఉంటే, మీకంటే సౌకర్యవంతులు వేరెవ్వరూ లేరు.



# విజయం అనేది ఒక ఐడియా!

విజయాలను సాధించిన మనుషులలో ఏ ఒక్కరూ డబ్బులను, విజయాన్ని వెదుకుతూ పరుగులు పెట్టడం లేదు. వారు ఏదో ఒక లక్ష్యం, ఒక ఐడియాను రూపొందించుకుని పరుగులు పెడుతుంటారు. దానిని ఎలా సాధించాలనే విషయమైన స్పష్టమైన దృక్కోణం వారికి ఉంటుంటుంది. అందువల్లనే వారు విజయకేతనాలను ఎగురవేస్తుంటారు.

ఈ ప్రపంచంలో మూడురకాలైన మనుషులు ఉన్నారు. పేదలు, ధనవంతులు, పరిపూర్ణ సంపదను కలిగినవారు. పేదలు ఎప్పుడూ డబ్బులను గురించే మాట్లాడుతుంటారు. ధనవంతులు ఎప్పుడూ ఖరీదైన కారు, ఆడంబరమైన భవనం అంటూ ఎప్పుడూ వస్తువులను గురించే మాట్లాడుతుంటారు. పరిపూర్ణ సంపద కలిగినవారు ఎప్పుడూ తమ యొక్క ఐడియాలు, ఆలోచనలను గురించే మాట్లాడుతుంటారు.

వీరు ముగ్గురూ వేర్వేరు విధాలుగా ఆలోచిస్తుంటారు. పేదలు డబ్బులను వెంటాడుతుంటారు. ధనవంతులు డబ్బులను, వస్తువులను ప్రోగుచేస్తుంటారు. పరిపూర్ణ సంపద కలిగినవారు, డబ్బులను ప్రోగుచేస్తుంటారు.

మీ దగ్గర మంచి ఆలోచనలు, పథక రచనలు ఉన్నట్లయితే, డబ్బులు మిమ్మల్ని వెదుక్కుంటూ వస్తుంటాయి. మీ కృషికి తగిన ఫలితాలు లభిస్తుంటాయి. ఆవిధంగా పరిపూర్ణ సంపదను పొందవచ్చు.

# గౌరవప్రదంగా ఉండండి!

ఎప్పుడూ తప్పులు చేస్తుండే స్నేహితులతో కలగలసిపోయి, తన కుమారుడు తిరుగాడుతుండటాన్ని చూసిన తండ్రి ఆందోళనలో మునిగిపోయాడు. తన కుమారుడిని ఒకరోజు పిలిచాడు. తమ ఇంట్లోనున్న నూరేళ్ళ పాత కారును కుమారునికి చూపించాడు. ''దీనిని పాతసామానులను కొనే అంగడికి తీసుకెళ్లు. వాళ్ళు ఎంత ధరకు కొంటారనే విషయాన్ని అడిగి తెలుసుకుని రాగలవు''అని చెప్పాడు.

''ఎందుకు నాన్నా, ఈ కారును అమ్మడం?''అని కుమారుడు ప్రశ్నించాడు. ''నేను కారును అమ్మేయమని చెప్పడం లేదు. ధరను మాత్రమే అడిగి తెలుసుకుని ఇంటికి వచ్చెయ్'' అని చెప్పాడు. కుమారుడు వెళ్ళినంత వేగంతో ఇంటికి తిరిగి వచ్చాడు. ''అంతా పాత లోహాలుగా ఉన్నాయంటూ, వేయి రూపాయలు ఇస్తామని చెప్పారు నాన్నా''అని చెప్పాడు. ''సరే, ప్రక్క వీధిలోనున్న కారు డీలర్ దగ్గరకెళ్ళి అడుగు''అని చెప్పాడు. అక్కడికి వెళ్ళి తిరిగి వచ్చిన కుమారుడు, ''ఎక్కువకాలంపాటు ఉపయోగించిన కారు కాబట్టి, పదివేల రూపాయలను ఇస్తామని చెప్పారు నాన్నా''అంటూ వివరించాడు.

''సరే, పాత కారులను అమ్ముతుండే సంస్థకు వెళ్ళి, మన కారు ధరను కనుక్కుని వచ్చెయ్''అని చెప్పగానే, సదరు కుమారుడు వేగంగా తిరిగి వచ్చాడు. ''ఇండియాలో ఇలాంటి వింటేజ్ (పాతకాలపు) కారులు ఐదు మాత్రమే ఉన్నాయట. అందుకే వాళ్ళు మన కారుకు ముప్పై లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు నాన్నా''అని చెప్పాడు.



అందుకు సదరు తండ్రి, ''అర్థం చేసుకో! ఆ కారు యొక్క విలువ తెలిసినవారే, దాని ధరను చక్కగా చెబుతున్నారు. నీ విలువ తెలిసినచోట ఉన్నప్పుడే నీకు గౌరవమర్యాదలు. ఏమాత్రం విలువలు తెలియనివారితో కలగలసిపోతూ, తప్పుడు మార్గాలలో తిరుగాడుతున్నట్లయితే, నీకు ఎటువంటి గౌరవమర్యాదలు లభించవు. నీకు గౌరవమర్యాదలు లభించనిచోట ఉన్నట్లుగా అవగతమైనప్పుడు, ఆ క్షణమే అక్కడ్నుంచి బయటపడాలి'' అని వివరించాడు. ఆ కుమారుడు విషయాన్ని అవగతం చేసుకున్నాడు.





# స్థిరమైన నిండుసంపదకు...

- మీ వ్యక్తిగత పురోభివృద్ధికి డబ్బును ఖర్చు చేయండి. మీరు ఏ రంగంలో ఉన్నప్పటికీ, దానికి సంబంధించిన విషయాలను వెదికి వెదికి చదవండి. మీ అర్హత అభివృద్ధి చెందినప్పుడే ఆదాయం కూడ పెరుగుతుంటుంది.
- మీ యొక్క ఉద్యోగమో, వ్యాపారమో, పరిశ్రమో అందిస్తోన్న ఆదాయం స్థిరంగా ఉంటుండాలి. బాగా పరిశీలించి డబ్బులను పెట్టుబడిగా పెట్టినట్లయితే, మీ డబ్బులూ మీకోసం సంపాయిస్తుంటాయి.
- మీకు అవసరమైన వస్తువులను కొనుక్కోవడంలో తప్పు లేదు. చేతినిండుగా డబ్బులు ఉన్నందువలన ఏవేవో వస్తువులను కొంటూ ఇంటి నిండుగా ప్రోగుచేయవద్దు.
- మీలాగానే జీవనశైలిని కలిగినవారితో స్నేహబంధాలను గట్టి పరుచుకునేందుకు ప్రయత్నించండి. మీకంటే వసతి సౌకర్యాలతో జీవించేవారితో, కలగలసిపోతున్నప్పుడు, వారిలాగానే ఆడంబర ఖర్చులను చేస్తూ, డబ్బులను కోల్పోవడం జరుగుతుంటుంది.

ఎక్కువ డబ్బులను సంపాయించే వ్యక్తి ధనవంతుడు కాదు. డబ్బులను ఏవిధంగా పెట్టుబడి పెట్టడం, ఏవిధంగా పొదుపు చేయడం, ఏవిధంగా ఖర్చు చేయడమనే విషయాల్ని నేర్చుకుంటున్న వ్యక్తే గొప్ప ధనవంతునిగా మారిపోతుంటాడు. మిమ్మల్ని ధనవంతునిగా మార్చివేసే ఆ రహస్యాలు :

● కొన్ని లక్షల రూపాయలను ఖర్చు చేసి కొనుక్కున్న కారును రెండు సంవత్సరాలలో సగం ధరకు విక్రయించి, మరలా కొత్త కారును కొంటుంటారు కొంతమంది. కొన్ని వేల రూపాయలను చెల్లించి కొనుక్కున్న చరవాణి పరికరాన్ని ఒకే సంవత్సరంలో కేవలం కొన్ని వందల రూపాయలకే మార్పిడి చేసుకుని కొత్త చరవాణి పరికరాన్ని కొంత మంది కొంటుంటారు. ఈ జీవనశైలి తప్పు. ఈవిధంగా కాలగమనంలో విలువ తగ్గుతుండే వస్తువులకోసం అధికంగా ఖర్చు చేయవద్దు.

● చక్రవడ్డీ అనేది ఈ ప్రపంచంలో ఎనిమిదవ అద్భుతం. ఒక పొదుపు పథకంలో, భవిష్యత్ కోసమైన స్థిరధరావతు (ఫిక్స్‌డ్ డిపాజిట్) వడ్డీపై వడ్డీని చేర్చి పలు సంవత్సరాలలో ఎన్నోవంతులు పెరిగి చేతికి అందుతుంటుంది. ఇంకొకవైపు ఎక్కువ అప్పులను చేసినట్లయితే, దానికివడ్డీపైవడ్డీని చెల్లిస్తూ, చాలా డబ్బులను చెల్లించవలసి ఉంటుంది. ఏది సరైనదనేది మీరే తీర్మానించుకోవాలి.

● మీ యొక్క పొదుపు, పెట్టుబడి మరియు ఆస్తుల విలువను కొంతకాలం తరువాత గణించి చూడండి. దాని నుంచి మీ యొక్క అప్పులను తీసివేసినప్పుడు మిగులు ఎంత వస్తుందో, అదే మీ యొక్క ఆస్తి. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మీరు సౌకర్యవంతంగా ఉన్నారా, లేక అప్పులతో అవస్థలు పడుతున్నారా అనే విషయాన్ని ఇది స్పష్టీకరిస్తుంటుంది.




● సంపాదనకంటే అధికంగా ఖర్చు చేయవద్దు. తత్ఫలితంగా మీరు అప్పులు చేయవలసి వస్తుంటుంది. సదరు అప్పుల కోసం చెల్లిస్తుండే వడ్డీ, మిమ్మల్ని బయటపడలేని అప్పుల ఊబిలోకి పడేస్తుంటుంది. విలువ పెరుగుతుండే స్థలాలు, బంగారంలో పెట్టుబడి పెట్టండి. తత్ఫలితంగా భవిష్యత్తులో మంచి ఫలితాలు అందుతాయి.

● అప్పులలో మంచి అప్పులు ఉంటాయి; చెడు అప్పులు ఉంటాయి. క్రెడిట్ కార్డు ద్వారా ఖర్చు చేసే మొత్తాన్ని చూపించకపోవడం వలన ఏర్పడే అప్పు, పర్సనల్ లోన్ తీసుకోవడం వలన ఎదురవుతుండే అప్పులకు అధికవడ్డీని వసూలు చేస్తుండేవి చెడు అప్పులు. అప్పు చేసి ఇల్లు కొనుక్కున్నట్లయితే, అది మంచి అప్పు. దానికి వడ్డీని పోల్చి చూస్తే తక్కువ. ఎందుకంటే కాలగమనంలో ఆ ఇల్లు విలువ బాగా పెరుగుతుంటుంది. ఈ తేడాను తెలుసుకోండి.

● మీరు డబ్బులను ఏవిధంగా నిర్వహిస్తున్నారనే విషయాన్ని అనుసరించే మీ యొక్క స్థాయి గణించబడుతుంటుంది. పిసినారిగా ఉండకూడదు; అయితే పొదుపు చేయండి; అవసరాలకు ఖర్చు చేయండి; అనవసరమైన ఆడంబరాలు వద్దనేవద్దు.

● 'నేను విలాసవంతంగా జీవిస్తున్నాను' అని చూపించుకునేందుకు ఆడంబరమైన ఖర్చులను చేయడం తప్పు. మీ యొక్క జీవితానికీ, పనితీరుకు అవసరమవుతుండే సౌకర్యాలకు మాత్రమే ఖర్చు చేయండి.

● మీ జీవితానికి ఒక లక్ష్యం ఉన్నట్లుగానే, మీ డబ్బులకు కూడ ఒక లక్ష్యాన్ని నిర్ణయించండి. ఈ సంవత్సరం పెడుతోన్న పెట్టుబడి, ఐదు సంవత్సరాలలో ఎంత మొత్తానికి పెరగాలి అంటూ ఒక లక్ష్యాన్ని నిర్ణయించండి. అందుకు తగిన పథకాలు కనబడుతుంటాయి. ●






# 3,000 పంచెలతో బ్రహ్మాండమైన పువ్వులముగ్గు... రామ్‌రాజ్ కాటన్ నిర్వహించిన ఆసియా సాధన




ఓనమ్ పండుగ సందర్భంగా మహాబలి చక్రవర్తిని ఆహ్వానించేందుకు 10 రోజులపాటు గృహాలలో పువ్వులముగ్గులను వేయడం సంప్రదాయం. పలువిధాలైన రంగురంగుల పువ్వులను ఉపయోగించి వేస్తుండే ఈ పువ్వులముగ్గును, పంచెలతో బ్రహ్మాండంగా రూపొందించింది రామ్‌రాజ్ కాటన్.

ఈ సంవత్సరం ఓనమ్ పండుగను కేరళమ్ ప్రజలతో భావోద్వేగపరంగా వేడుక జరుపుకునేవిధంగా కొచ్చి, ఫోరమ్ మాల్‌లో ఆగస్ట్ 9 - వ తేదీన ఈ పంచెల పువ్వుల ముగ్గు రూపొందించబడింది. రామ్‌రాజ్ కాటన్ ఉత్పత్తులైన వివిధ రకాలైన 3,000 పంచెలను ఉపయోగించి ఎన్నోగంటలపాటు చేసిన కృషితో దీనిని రూపొందించాము. 707 చదరపు అడుగుల వైశాల్యంలో బ్రహ్మాండంగా రూపుదిద్దబడిన ఈ అందమైన పువ్వుల ముగ్గును వేలసంఖ్యలో ప్రేక్షకులు చూసి ఆనందించారు. పలువురు పంచెలను ధరించి వచ్చి, ఈ పువ్వులముగ్గుతో ఛాయాచిత్రాలను మరియు రీల్స్‌ను తీసుకున్నారు.

మన పారంపర్య వస్త్రమైన పంచెను గౌరవనీయమైన వస్త్రంలాగ మార్చివేసే పనిని అంకితభావముతో చేస్తూ వస్తోన్న రామ్‌రాజ్ కాటన్ సంస్థ, కేరళమ్ పారంపర్యమైన పువ్వులముగ్గును నిత్యనూతనమైన ఆకృతితో రూపొందించింది.

'పంచెలను ఉపయోగించి రూపొందించిన అతి పెద్ద పువ్వులముగ్గు'అంటూ ASIA BOOK OF RECORDS సాధనను దీని ద్వారా రామ్‌రాజ్ కాటన్ సృష్టించింది.



# పరిపూర్ణ సంపద అందించే ఫార్ములాలు!



లెక్కల పాఠాలను ఇష్టపడి చదువుతుండేవారి సంఖ్య తక్కువ. ఆవిధంగా లెక్కలు నచ్చకపోయినప్పటికీ, దాని ప్రాథమిక విషయాలను గురించి తెలియనివారికి డబ్బుల నిర్వహణ చేతకాదు. ఇక్కడ అందరికీ ఒకరోజులో లభిస్తుండేది 24 గంటల సమయమే. అందులో అధికపక్షం ఎన్నిగంటలపాటు కృషిచేద్దామనే లెక్కలు ఉండవు. ఆవిధంగా ఎన్ని గంటలపాటు కృషి చేసినప్పటికీ, ఒక ప్రత్యేకించిన స్థాయికే ఆదాయం లభిస్తుంటుంది. దానిని దాటుకుని ఆదాయం పెరిగేందుకు, మీ డబ్బులు మీ కోసం కృషి చేయవలసివుంటుంది. మీ కుటుంబ భద్రత కూడ ముఖ్యాతిముఖ్యం.

ఇవన్నీ లెక్కించిన పిదపే, ఒకరు తనకోసమైన జీవితభీమా పథకాన్ని ఏ స్థాయికి తీసుకోవాలి, ఏ అవసరానికి ఎంత మొత్తాన్ని ఖర్చు చేయాలి, పెట్టుబడి ఎప్పుడు రెట్టింపు అవుతుంది, ఎక్కడ ఎంత మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టాలనే పథక రచనలను గురించి కొన్ని నియమనిబంధనలు ఉన్నాయి. అవి ఇక్కడ :

- 'మీరు పెట్టుబడి పెట్టిన డబ్బులను మూడు సంవత్సరాలలో రెండింతలుగా తిరిగి ఇస్తాము'అంటూ ఆశ చూపించి, మోసం చేస్తుండే మోసగాళ్ళ సంఖ్య పెరుగుతూనేవుంది. వారి తీయనైన మాటలను నమ్ముతూ చాలామంది మోసపోతున్నారు. జాగ్రత్త వహించండి. ప్రభుత్వమే వడ్డీశాతాన్ని నిర్ణయిస్తుంటుంది. దానిని దాటుకుని, ఎక్కువ మొత్తాన్ని ఏ ఒక్కరూ ఇచ్చేందుకు కుదరదనేది యదార్థం. మీ పెట్టుబడి ఎప్పుడు రెండింతలుగా పెరుగుతుందనే విషయాన్ని నిబంధన 72 (Rule 72) ద్వారా సులభంగా తెలుసుకోవచ్చు. చెప్పాలంటే, 72 అనే సంఖ్యను వడ్డీరేటుతో భాగిస్తే, లభిస్తుండే అంకె ఏదో, అన్ని సంవత్సరాల కాలం పడుతుంది. ఉదాహరణకు, సంవత్సరానికి 8% వడ్డీని అందించే ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకంలో పెట్టుబడి పెట్టినట్లయితే, మీ పెట్టుబడి 9 సంవత్సరాలలో రెట్టింపు అవుతుంది. ప్రభుత్వ ఋణపత్రాలు, స్టాక్ మార్కెట్‌కు చెందిన మ్యూట్యువల్ ఫండ్ పథకాలు మొదలైనవాటిలో వడ్డీ అధికం. వాటిలో డబ్బులను పెట్టుబడిగా పెట్టండి.

● 'ద్రవ్యోల్బణం' అనే ఒక విషయాన్ని గురించి తరచుగా కొంత మంది మాట్లాడుతుండటాన్ని మీరు వినేవుంటారు. ఈ విషయాన్ని అందరూ అవగతం చేసుకోవాలి. డబ్బు విలువైనదే! అయితే, దానిని అలాగే అలమారలో పలు సంవత్సరాలపాటు తాళం వేసిపెట్టినట్లయితే, దాని విలువ తగ్గిపోతుంటుంది. ఉదాహరణకు, ఈ సంవత్సరం 50 రూపాయలకు కొనుక్కున్న వస్తువును రెండు సంవత్సరాల తరువాత 60 రూపాయలకు కొనవలసివుంటుంది. అంటే, డబ్బులు తన విలువలో 10 రూపాయలను కోల్పోయినట్లుగా అర్థం. డబ్బు విలువ ఏ స్థాయికి తగ్గిపోయిందనే విషయాన్ని నిబంధన 70 ద్వారా తెలుసుకోవచ్చు. చెప్పాలంటే, 70 అనే సంఖ్యను ద్రవ్యోల్బణం శాతంతో భాగించినప్పుడు లభించే అంకె ఏదో, అన్ని సంవత్సరాల కాలం పడుతుంది. ద్రవ్యోల్బణం 7 శాతం అయినట్లయితే, మీ చేతుల్లోనున్న డబ్బు యొక్క విలువ 10 సంవత్సరాలలో సగానికి తగ్గిపోతుంది.

● మీ మొత్తం ఆదాయాన్ని ఏవిధంగా ఖర్చు చేస్తున్నారు? దీనికి 50:30:20 అనే నియమాన్ని పాటించాలి. అంటే, మీ ఆదాయంలో 50 శాతాన్ని కిరాణాసరుకులు, ప్రయాణపు ఖర్చులు, ఇంటిఅద్దె, విద్యుత్ ఛార్జీలు, నెలసరి వాయిదా వంటి అత్యవసరాలకు ఖర్చు చేయాలి. 30 శాతం డబ్బులను వినోద కాలక్షేపాలు, యాత్రలు వంటి కోరికలకు ఖర్చు చేయవచ్చు. 20 శాతం ఆదాయాన్ని భవిష్యత్ అవసరాలకోసం పొదుపు మరియు పెట్టుబడులకు కేటాయించాలి.



● కుటుంబంలో ఎవరికైనా అకస్మాత్తుగా ఎదురవుతుండే అనారోగ్య సమస్యలతో మొదలుపెట్టి, పలువిధాలుగా ఒకరికి ఎప్పుడైనా సరే అత్యవసర ఖర్చులు ఏర్పడవచ్చు. ఇటువంటి సమస్యలను సంభాలించేందుకు చేతులలో కొంత డబ్బులను పెట్టుకోవాలి. ఈ డబ్బులను ఏ క్షణంలోనైనా తీసుకుని, తగినవిధంగా ఉపయోగించుకునేందుకు డెబిట్ కార్డు మరియు జీపే సౌకర్యం కలిగిన బ్యాంకు ఖాతాను కలిగివుండాలి.

● ఇంటిఅప్పు, వాహనానికి చెందిన అప్పు, పిల్లల యొక్క ఉన్నత చదువులకోసం చేసిన అప్పులు అంటూ పలువిధాలైన అత్యంతావశ్యక అప్పులను పలువురు చేస్తుంటారు. ఈ అప్పులు అన్నింటికీ సంబంధించిన నెలసరి వాయిదాల మొత్తం అనేది, ఒకరి యొక్క నెలసరి ఆదాయంలో 40 శాతంలోపే ఉండాలి. ఉదాహరణకు ఒకరి యొక్క నెలసరి జీతం ఒక లక్ష రూపాయలు అయినట్లయితే, అతను చెల్లించే నెలసరి వాయిదాల మొత్తం 40 వేల రూపాయలను మించకుండా ఉండేవిధంగా చూసుకోవాలి.

● ఒక్కొక్క కుటుంబ పెద్ద జీవితభీమా పథకంలో చేరడమనేది అత్యంతావశ్యకం. కుటుంబానికి తగినంత ఆదాయాన్ని సంపాయించే వ్యక్తికి ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే, కుటుంబం నానాఇబ్బందులను ఎదుర్కోవలసివుంటుంది. అటువంటి సమయాలలో జీవిత భీమా పరిహారమొత్తం చేదోడుగా ఉంటుంటుంది. తక్కువ ప్రీమియముతో అధిక జీవిత భీమాను అందించే టెర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ (Term Life Insurance) అనే పథకంలో యువప్రాయంలోనే చేరవచ్చు. ఒకరి యొక్క సంవత్సర ఆదాయంలాగ కనీసం 20 వంతుల మొత్తానికి ఈ పాలసీని తీసుకోవడం సరిగ్గా ఉంటుంది. ఉదాహరణకు ఒకరి యొక్క సంవత్సర ఆదాయం 5 లక్షల రూపాయలు అయినట్లయితే, అతను ఒక కోటి రూపాయలకు టెర్మ్ ప్లాన్‌ను తీసుకోవాలి. ఇందుకు సంవత్సరానికి చెందిన ప్రీమియం సుమారు 16,000 అనే స్థాయిలో ఉంటుంటుంది. పాలసీ కాలం వరకు ఆరోగ్యవంతముగా ఉంటుండేవారికి, ఇది తిరిగి లభించకపోయినప్పటికీ, కుటుంబానికి భద్రతను కల్పిస్తుంటుంది. ఈ విధమైన పాలసీలను తీసుకోవడం వలన కుటుంబానికి ధైర్యం బలపడుతుంటుంది.

● ఒకరి దగ్గర ఏ వయస్సులో ఎంత సంపద ఉండాలనే విషయానికి సంబంధించి ఒక నియమం ఉన్నది. ఒకరి యొక్క వయస్సును, అతని సంవత్సర ఆదాయంతో గుణించినప్పుడు వచ్చే ఆదాయము ఎంతో, అందులో కనీసం 20 లో ఒక భాగమైనా ఉండాలి. ఉదాహరణకు 40 యేళ్ళ వ్యక్తి యొక్క సంవత్సర ఆదాయం 10 లక్షల రూపాయలు అయినట్లయితే, రెండింటినీ గుణించినట్లయితే 4 కోట్ల రూపాయలు వస్తుంటాయి. ఇందులో 20 లో ఒక భాగం, అంటే 20 లక్షల రూపాయల సంపదను సదరు వ్యక్తి కలిగివుండాలి. ఈవిధంగా లేనప్పుడు, అతను పెట్టుబడులను సరిగ్గా చేయలేదని అర్థం. కాబట్టి ఈ విషయంలో తగిన జాగ్రత్తలను పాటిస్తుండాలి.

● మీ విశ్రాంతి జీవితములో మీ దగ్గర ఎంత మొత్తం డబ్బులు ఉండాలి, పదవీ విరమణ తదనంతరం జీవితాన్ని నెట్టుకొచ్చేందుకు, మీ యొక్క సంవత్సరపు ఖర్చులు ఎంతమాత్రమో, అదేవిధముగా కనీసం 25 వంతుల డబ్బులను పొదుపు చేయాలి. అప్పుడే దాని నుంచి లభిస్తుండే వడ్డీ మొత్తంతో కుటుంబాన్ని ఎటువంటి శ్రమ లేకుండా నిర్వహించేందుకు కుదురుతుంటుంది. ●



# పరిపూర్ణ సంపద మనకు గొప్పవరం!

- మనం ప్రశాంతంగా జీవించాలి. జీవితంలో విజయాన్ని సాధించాలి. అందుకోసం ఏమేమి చేయాలి? 'శారీరక ఆరోగ్యం, దీర్ఘాయుష్షు, తగినంత సంపద, పేరుప్రతిష్ఠలు, ఆధ్యాత్మిక చింతన మొదలైనవాటితో గొప్పగా జీవించుదాం' అని చెప్పాను.

మీరే ఆలోచించి చూడండి... శారీరక ఆరోగ్యం కావాలా, వద్దా? తదనంతరం దీర్ఘాయుష్షు. మనం చేపట్టిన పనిని ముగించాలి. జ్ఞాన సంపదను తెలుసుకునేందుకే జన్మించాము. జీవితంలో ఎక్కువకాలం పాటు అందుకు తగిన మార్గంలోనే ఉంటున్నాము. అది నెరవేరాలి. కాబట్టి దీర్ఘాయుష్షు కావాలి. తరువాత, తగినంత సంపద. ఈ ప్రపంచములో జీవించేందుకు వసతిసౌకర్యాలు కావాలి కదా! అన్నీ మంచిగా జరగాలని భావించడమే మంచి సంపద.

'నేను చేస్తుండే పనులన్నీ, అందరికీ మంచినే చేయుగాక'అనే ఉన్నతమైన భావనే కీర్తిప్రతిష్ఠలను అందిస్తుంటుంది. చివరగా ఆధ్యాత్మిక చింతన. మనం ఏ లక్ష్యంతో జన్మించామో, ఆ లక్ష్యాన్ని సాధించేందుకు ఆధ్యాత్మికపరమైన చింతన కావాలి. ఈ ఐదింటినే 'శారీరక ఆరోగ్యం, దీర్ఘాయుష్షు, తగినంత సంపద, పేరుప్రతిష్ఠలు, ఆధ్యాత్మిక చింతన గొప్పగా ఉండుగాక'అని చెబుతున్నాను.

- సహనం, పట్టువిడుపులతో ఉండటం, త్యాగం మొదలైనవాటి వలన ఏమి జరుగుతుందంటే, మన చుట్టూవున్న జనముతో ఆత్మీయంగా కలగలసిపోతూ స్నేహబంధాలను బలపరుచుకునేందుకు కుదురుతుంటుంది. 'మనం, మన యొక్క చేతల ద్వారా ఇతనికి ఏమి మంచిని చేయగలము?'అని ఆలోచించాలి. అందుకోసం మీ యొక్క క్షేమాన్ని లేక సంపదను కోల్పోతూ చేయవలసిన అవసరం ఏమీ లేదు. మీ దగ్గరున్నవాటిని కోల్పోకుండా చేస్తేనే చాలు. మనం ఒకరికి ఒక మంచి చేయాలనే భావన ఉన్నట్లయితే, అదే మంచిగా జరుగుతుంటుంది.

మీరు ఏమి చేయాలనే విషయాన్ని ఎంపిక చేసుకుని, ఆవిధంగా చేసేందుకు కార్యనిర్వహణలోకి దిగినప్పుడు పరిపూర్ణ సంపద ఉన్నట్లుగా మన మానసిక స్థితి అభివృద్ధి చెందుతూనేవుంటుంది.

- ప్రకృతి, సమాజం, తను... మొదలైన మూడింటి కలయికతో జరుగుతుండేదే జీవితం. జీవితం విజయవంతంగా మారాలంటే, మనం ప్రకృతిని, సమాజాన్ని అవగతం చేసుకుంటూ జీవించాలి; గౌరవప్రదంగా ప్రవర్తించాలి. అదేవిధంగా ఏ కార్యం కోసం ఈ జన్మను పొందేమనే లక్ష్యాన్ని అవగతం చేసుకోవాలి. సదరు లక్ష్యానికి తగిన

## పూజ్యశ్రీ వేదాద్రి మహర్షి

విధంగా, మన జీవనశైలిని రూపొందించుకోవాలి.

అప్పుడే ఎటువంటి వ్యథలు దగ్గరకు రాకుండా జీవించగలము; పొరపాటున మనం పొందుతుండే కష్టాలనుంచి బయటపడేందుకు కుదురుతుంది. ఇతరుల వలన మొదలయ్యే కష్టాల నుంచి మనలను రక్షించుకునేందుకు కుదురుతుంది.

● తనకు, ఇతరులకు వర్తమానకాలంలో, భవిష్యత్‌కాలంలో ఎటువంటి కష్టాలను కలిగించని పనులను చేయాలి. సాధ్యమైనంతవరకు ఇతరులకు సాయాలను చేయాలి. ఇదే వేదాలు, పురాణాలు చెబుతుండే ఉపదేశాల యొక్క సారాంశం. మనవల్ల కుదిరినంత వరకు ఇతరుల కష్టాలను తీర్చేందుకు తగిన సాయాన్ని చేయాలి. తత్ఫలితంగా మనకు ఎటువంటి కష్టాలు ఎదురుపడకుండా చూసుకోవాలి.

తనకూ ఎటువంటి కష్టనష్టాలు లేకుండా, ఇతరులను కష్టపెట్టకుండా జీవించే జీవితమే అత్యున్నతమైనది. మనకు ఏమేమి అవసరమో, అటువంటి పరిస్థితులు ఈ జీవితంలో వాటంతటకు అవే ఏర్పడుతుంటాయి. ఇందుకోసం బ్రతిమలాడుతూ మనం ఏ ఒక్కదానిని పొందాల్సిన అవసరమే లేదు. ఏచోట, ఏకాలంలో, ఎటువంటి ఉద్దేశ్యంతో, ఏ పనిని, ఎంతటి ప్రతిభావంతంగా చేస్తుంటామో... దానికి తగినవిధగా ఫలితం ఉంటుంది; విజయమూ లభిస్తుంది.

● జీవితంలో నిత్యం సంతోషం స్థిరపడుతుండాలి. అందుకు ఏమరుపాటుకు లోనుకాకుండా జీవించాలి. పేరాశ, అజ్ఞానం, తప్పుడు లెక్కలు, అవగాహన లేకపోవడం, పగ, ప్రకృతి విధ్వంసం వంటి ఆరువిధాలుగా ఏమరుపాటులు ఎదురవుతుంటాయి. ఏమరుపాటు స్థాయిని అనుసరించి ఆందోళన, వ్యథ మొదలవుతుంటాయి.

సాధారణంగా అందరూ తమ జీవితాలలో అనుభవిస్తుండే వ్యథలకు ఏమరుపాటే ప్రధానకారణముగా ఉంటోంది. ఏమరుపాటు నుంచి తప్పుకునే ఆలోచన, సదరు ఆలోచన ద్వారా లభించే వివరణను కార్యరూపంలోకి తీసుకునిరాగలిగిన జ్ఞానం మనకు కావాలి. చక్కగా ఆలోచించిన పిదప ఒక మంచి నిర్ణయాన్ని తీసుకోవాలి. ఆ నిర్ణయాన్ని కార్యరూపంలోకి తీసుకునిరాగల ప్రతిభ, ధైర్యం కావాలి. ఇటువంటి ఆలోచన, దానివలన ఏర్పడే అవగాహన, ఆ మార్గంలో ఏర్పడిన జీవనశైలి, విజయం అనేవి ప్రశాంతతను అందిస్తుంటాయి.

● కోరికలను ఒక్కొక్కటిగా కార్యరూపంలోకి మార్చేందుకు పథక రచన చేయాలి. వాటిని వరుసక్రమంలో పెట్టాలి. ఒక సమయంలో ఒక దానిపైనే దృష్టి పెట్టినట్లయితే, దేనినైనా సాధించవచ్చు. నెరవేర్చుకోలేని నూరు ఆశల కుప్పను మనస్సులో ప్రోగుచేసుకుని అవస్థలు పడటం వలన ఏమి లాభం? మానసిక ప్రశాంతత, మానసిక బలం, కార్యనిర్వహణ, సద్గుణాలు అన్నీ మాయమైపోతుంటాయి.

వీటన్నింటిని మార్చేందుకు పథక రచన సాయపడుతుంది. ఈ స్వీయపరిశోధన విజయవంతమైన పిదప, మనస్సు ఆనందమయంగా మారిపోతుంటుంది. ధైర్యం బలపడుతుంది. దేనినైనా సాధించగలమనే ఉత్సాహం పెరుగుతుంటుంది. విశాలదృక్పథాన్ని అలవరుచుకున్నట్లయితే, సహనం, ప్రేమాభిమానాలు అంటూ పలువిధాలైన సద్గుణాలు అధికమవుతుంటాయి. చేపట్టిన పనిలో తప్పకుండా విజయం లభిస్తుంది.

● ప్రతి మనిషి జీవితంలో ఐదు బాధ్యతలను నెరవేర్చాలి. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, కుటుంబసభ్యులకు ప్రక్కబలంగా ఉండటం, సమాజ శ్రేయస్సుకు తోడ్పడటం, ఎవరికీ చెడు చేయకుండా ఉండటం, దేశాభివృద్ధికి తగిన కృషిని చేయడం, విశ్వశాంతి కోసం ప్రార్థించడం, ప్రకృతిని కాపాడుకోవడం వంటి ఐదు బాధ్యతలను ఖచ్చితంగా పాటించాలి. ●


RAMRAJ కాటన్ భారతీయ సంస్కృతి

# తేటతెలుపు

భావనలు

## THEATA TELUPU

తెలుగు మాసపత్రిక

సంపుటి - 9 సంచిక - 7
అక్టోబర్, 2026
విలువైన ప్రచురణ - లోకజ్ఞానసూచిక

గౌరవ సంపాదకులు
**కె.ఆర్. నాగరాజన్**

సంపాదకుడు
**టి.జె. జ్ఞానవేల్**

కార్యనిర్వాహక సంపాదకుడు
**ఐ. అరుణ్**

పుస్తక అలంకరణ - సమాచార సేకరణ
తరు మీడియా (ప్రై) లిమిటెడ్.,
నెం: 188, క్రింది అంతస్తు,
14 వ క్రాస్ వీధి జంక్షన్, డిఫెన్స్ కాలనీ,
ఈక్కాడుత్తాంగల్, చెన్నై - 600 032.
చరవాణి : 99529 20801
email : contacttharu@gmail.com



ఈ పుస్తకంలోని ఏ ఒక్క భాగమూ ముద్రాపకుని వ్రాత పూర్వకమైన ముందస్తు అనుమతి పొందకుండా మలి ముద్రణ చేయడమో, అచ్చు మరియు అంతర్జాల ముద్రణా విధానాలలో మలి ముద్రణ చేయడమో, కాపీరైట్ చట్టరీత్యా నిషేధించబడినది.



Published by
**K.R. NAGARAJAN**
Published from
10, Sengunthapuram, Mangalam Road
TIRUPUR-641604, TAMILNADU
Phone No : 0421- 4304106
Cell No : 98422 74137

# నిండుసంపద అందించే నాలుగు సంతోషాలు!



'మన దగ్గర తగినన్ని డబ్బులు ఉన్నాయి' అనే తృప్తి మనకు సంతోషాన్ని అందిస్తుంటుంది. 'అతనికంటే నా దగ్గర ఎక్కువ డబ్బులు లేవుగా?' అనే పోలిక ఆ సంతోషాన్ని మాయం చేస్తుంటుంది. 'నిండు సంపద మనకు నాలుగు విధాలైన సంతోషాన్ని అందిస్తుంది' అని బుద్ధభగవానుని వాక్కు.

- 'మన దగ్గర తగినంత సంపద ఉన్నది' అని అనుకోవడం వలన లభించే సంతోషం మొదటిది! దేశంలోనే ఒక గొప్ప కోటీశ్వరునికే ఈ సంతోషం లభిస్తుందనేమీ లేదు. చాలు అనే మనోభావాన్ని కలిగిన ఎవరైనా తృప్తితో దీనిని అనుభవించవచ్చు.
- 'నేను ఋజువర్తనతో సంపాయిస్తున్నాను' అనే భావన ద్వారా లభించే సంతోషం రెండవది! ఇతరులకు కష్టాలను కలిగించే పనులను చేయకుండా, తప్పుడు మార్గాలలోకి వెళ్ళకుండా, ఎవ్వరినీ మోసగించకుండా నిజాయితీగా సంపదను ప్రోగు చేసినప్పుడు ఈ తృప్తి లభిస్తుంటుంది.
- 'గొంతు పిసికే అప్పులు లేకుండా ప్రశాంతంగా ఉంటున్నాను' అనే భావన ద్వారా లభించే సంతోషం మూడవది! ఎటువంటి ఆందోళన లేకుండా సంతృప్తిని అందించే విషయం కదా ఇది!
- 'ఇతరులకు సాయం చేసే స్థాయికి ఉన్నతమైన స్థానంలో ఆ దేవుడు నన్ను కూర్చోబెట్టాడు' అనుకోవడం ద్వారా లభించే సంతోషం నాలుగవది! మన వలన కుదిరిన సాయాలను ఇతరులకు చేసినప్పుడు, లభించేది పరిపూర్ణ మానసిక తృప్తి!



# విజేతల యొక్క డబ్బు అలవాట్లు!

విజేతలైన వ్యక్తులు డబ్బు విషయంలో ఎటువంటి అలవాట్లను కలిగివున్నారనే విషయాన్ని తెలుసుకుని పాటించినట్లయితే, మన భవిష్యత్తు అత్యుత్తమంగా ఉంటుంది. సదరు అలవాట్లు :

- వారు ఒకేచోట, ఒకే రంగంలో పెట్టుబడి పెట్టడం లేదు. డబ్బులను విభజించి వేర్వేరు చోట్ల పెట్టుబడి పెడుతుంటారు. ఫిక్స్‌డ్ డిపాజిట్, స్థలం, బంగారం, స్టాక్ మార్కెట్ అంటూ విభజించుకుని పెట్టుబడులను పెట్టినట్లియితే డబ్బులు పెరుగుతుంటాయి.
- అధికవడ్డీని చెల్లించాల్సిన అప్పులను వారు తీసుకోవడం లేదు. తమ డబ్బులు అనవసర వడ్డీలకు ఖర్చు చేయడాన్ని వారు అడ్డుకుంటుంటారు.
- తమకు, తమ యొక్క వస్తువులకు శ్రద్ధాభక్తులతో భీమా చేయడం ద్వారా, భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను వారు చక్కగా ఎదుర్కొంటుంటారు.
- ఒక్కొక్కదానికి బడ్జెట్ వేసి వారు పథక రచన చేస్తుంటారు. ఆ యా పథకాలకు తగిన విధంగా డబ్బులను సేకరిస్తుంటారు.
- డబ్బు విషయంలో వారు ఏ ఒక్క నిర్ణయాన్ని వాయిదా వేయడమనేది జరుగదు. ఆవిధంగా వాయిదా వేయడం వలన నష్టంతోపాటు కొన్ని సమస్యలు కూడ ఎదురవుతుంటాయి. కాబట్టి, నిర్ణయాన్ని వెనువెంటనే కార్యనిర్వహణ చేస్తుంటారు.
- డబ్బులను కోల్పోకుండా ఉండేందుకు, ఏమరుపాటుకు గురవకుండా ఉండేందుకు వారు శ్రద్ధభక్తులతో కార్యనిర్వహణ చేస్తుంటారు. డబ్బులను జాగ్రత్త చేయడంలో అమితమైన హెచ్చరికతో ఉంటుంటారు.
- అధికవడ్డీ, అధికలాభం, త్వరితంగా డబ్బు విలువను పెంచుకోవడం వంటి ఆకర్షణీయమైన ఏమరుపాటు వలలలో వారు చిక్కుకుపోవడం లేదు. డబ్బులకు సంబంధించిన విషయాలలో స్పష్టతను కలిగివుంటుంటారు.



## వేచియుండటంలో అర్థం లేదు!

కళాశాల చదువును ముగించిన కుమారుడు, తనకంటూ ఒక ఉద్యోగం కోసం ప్రయత్నించకుండా, స్నేహితులతోపాటు తిరుగాడుతుండటం, ఎప్పుడూ గణిని యంత్రం తెరపై చలనచిత్రాలను చూస్తుండటం, సామాజిక మాధ్యమాలలో కాలక్షేపం చేయడం అంటూ సమయాన్ని ఖర్చు చేయసాగాడు. ఎన్నోరోజులు సహనంతోనున్న తండ్రి, ఒకరోజు తన కుమారుని పిలిచి, ''చిన్నారి ఆకలితో ఏడుస్తున్నప్పుడు వెంటనే పాలు త్రాగిస్తుంటారు. నువ్వు పెరిగి పెద్దవాడివయ్యావు. ఏదీ నిన్ను వెదుక్కుంటూ రాదు. అవకాశాలను నువ్వే వెదికి పట్టుకోవాలి''అని చెప్పాడు.

ఆ క్షణంలో కోపావేశాలు రేకెత్తగా, మనస్సులో తండ్రిని తిట్టుకున్నప్పటికీ, రోషంతో ఉద్యోగాన్ని వెదకడం మొదలుపెట్టాడు సదరు కుమారుడు. కిందామీదాపడుతూ ఏవేవో ఉద్యోగాలను చేస్తూ రెండేళ్ళలో ఒక పెద్ద సంస్థలో మంచి ఉద్యోగంలో స్థిరపడ్డాడు. ఆ ఉద్యోగం సమాజంలో తనకు కల్పించిన గౌరవాన్ని పరిశీలించినప్పుడు, అతనికి తండ్రి చెప్పిన జీవితపాఠం అర్థమయ్యింది.

ఎవరో వచ్చి మన సమస్యలను పరిష్కరిస్తారు. ఎవరో మనకు తగిన అవకాశాలను కల్పించి, అందిస్తారనే భావనతో వేచియుండటమనేది అర్థవంతమైన విషయం కాదు. మనకు కావలసిన వాటిని వెదికి పట్టుకోవాలి.

## మరలా కావాలి!

అర్జున్ పదవ తరగతి చదువుతున్నాడు. అతని పుట్టినరోజు కానుకగా ఒక ఖరీదైన చేతిగడియారాన్ని కొనిచ్చాడు అతని తండ్రి. అర్జున్ సంతోషానందాలతో ఆ గడియారాన్ని తన స్నేహితులందరికీ చూపించాడు. అయితే ఒకే ఒక వారంలోపు, ఒకరోజు ఆడుకుంటున్నప్పుడు, అతను క్రిందపడటం వలన చేతిగడియారం పగిలిపోయింది.

భయపడుతూ ఈ విషయాన్ని తండ్రికి చెప్పాడు. అయితే అర్జున్‌ను, అతని తండ్రి తిట్టలేదు. ''ఫర్వాలేదు. వేరే గడియారాన్ని కొనుక్కుందాం''అని చెప్పాడు. అర్జున్ నమ్మలేకపోయాడు. అయితే ఆ తరువాత అర్జున్ తండ్రి కొన్ని నిబంధనలను విధించాడు. ''ఈ రోజే నీకు ఇంకొక గడియారాన్ని కొనివ్వను. నీకు అప్పుడప్పుడు చిన్న చిన్న పనులను చెబుతుంటాను. నువ్వు ఆ పనులన్నింటినీ ముగించినట్లయితే డబ్బులను ఇస్తాను. ఆ డబ్బులను కూడబెట్టుకో. చేతి గడియారాన్ని కొనేంతటి డబ్బులు చేరగానే, నీకు నచ్చిన చేతి గడియారాన్ని కొందాము''అని చెప్పాడు.



వారాంతపు రోజులలో తోటపనులను చేయడం, ఇంటిని శుభ్రం చేయడం, మిద్దెపైన శుభ్రం చేయడం, మంచాలపై పరిచిన దుప్పట్లను తల్లి ఉతికిన పిదప, వాటిని తీసుకెళ్ళి మిద్దెపైన ఆరబెట్టి, ఆ తదనంతరం వాటిని తీసుకొచ్చి మంచాలపై పరుస్తుండటం అంటూ పలువిధాలైన ఇంటిపనులను ఆసక్తితో చేయసాగాడు. తండ్రి ఇచ్చిన డబ్బులను హుండీలో వేసి పొదుపు చేయసాగాడు. ఒకవిధంగా కొత్త చేతిగడియారాన్ని కొనుక్కునేందుకు తగిన డబ్బులను ఐదునెలలలో ప్రోగుచేయడం జరిగింది.

అయితే, ఈ కాలవ్యవధిలో అతను ఇంటిపనులను చక్కగా చేయడాన్ని నేర్చుకున్నాడు. క్రమశిక్షణను పాటించసాగాడు. పొదుపు చేయడాన్ని అలవాటు చేసుకున్నాడు. డబ్బు యొక్క విలువను గ్రహించాడు. మరలా చేతి గడియారాన్ని కొనుక్కోవడం కంటే, ఈ పాఠాలు అతనికి చాలా గొప్పగా అనిపించాయి. కొత్త చేతి గడియారాన్ని అతను జాగ్రత్తగా చూసుకుంటుంటాడు.



# భద్రతను కల్పించే డబ్బు నియమాలు!

- నెలలో అన్నిరోజులూ ఒకేవిధంగా ఉండేందుకు ప్రయత్నించండి. జీతం చేతికి అందగానే, నెలలోని మొదటివారములోనే ఎక్కువ డబ్బులను ఖర్చు చేయవద్దు. నెలాఖరు కోసం కొంత డబ్బులను చేతిలో పెట్టుకోండి.
- మొట్టమొదటగా సంపాయించడం మొదలుపెట్టినప్పుడే పొదుపు చేయడాన్ని ప్రారంభించండి. భవిష్యత్ యొక్క అవసరాలను యువ ప్రాయంలోనే అవగతం చేసుకోవడం మంచిది.
- పర్సనల్ లోను, గృహఋణం, వాహనం అప్పు అంటూ లభించే అప్పులన్నింటినీ తీసుకుని, నెలసరి వాయిదాలకు సంబంధించి అవస్థలు పడవద్దు. మీ చేతికి అందుతుండే ఆదాయంలో 40 శాతంలోపు మాత్రమే మీ యొక్క నెలసరి వాయిదా చెల్లింపులుగా ఉండాలనే విషయంలో స్పష్టతను కలిగివుండాలి.
- ఒక క్రెడిట్‌కార్డు కంటే ఎక్కువ క్రెడిట్‌కార్డులను తీసుకోవద్దు. క్రెడిట్ కార్డు ద్వారా వస్తువులను కొనుక్కున్నప్పటికీ, కొన్నిరోజుల తరువాత ఆ మొత్తాన్ని మీరు చెల్లించక తప్పదనే విషయాన్ని గుర్తుంచుకోవాలనే విషయం తప్పనిసరి.
- క్రెడిట్ కార్డుకు తక్కువ మొత్తాన్ని చెల్లించవచ్చు, మొత్తం డబ్బులను చెల్లించవచ్చు. చేతిలో డబ్బులు ఉన్నట్లయితే మొత్తం డబ్బులను చెల్లించండి. లేకపోతే ఎక్కువ వడ్డీని చెల్లించవలసివుంటుంది.
- ‘మీకు వెంటనే పర్సనల్ లోను ఇస్తాము. తీసుకుంటారా?’ అంటూ అడుగుతూ మాటిమాటికీ చరవాణి ద్వారా పిలుపులు వస్తుంటాయి. తప్పనిసరిగా అవసరమైనప్పుడే తప్ప, ఆ లోను తీసుకోవద్దు. మిగతా అప్పులకంటే దీనికి వడ్డీ అధికం.
- పెన్షన్ పథకాలు, భవిష్యత్ కోసం ఫిక్స్‌డ్ డిపాజిట్ వంటివన్నీ పదవీ విరమణ సమయానికి తగిన పొదుపులు. ‘మధ్యలో కొన్ని కారణాల కోసం వీటి నుంచి డబ్బులు తీసుకోవచ్చు’ అనే నియమం ఉన్నది. అయినప్పటికీ ఆవిధంగా తీసుకోవద్దు.
- ఇల్లు లేక ఇంటిస్థలాన్ని కొనుక్కుంటున్నప్పుడు, సదరు సంస్థ పిలుచుకెళ్తుండే వాహనంలో వెళ్ళొద్దు. మీరు విడిగా వెళ్ళి, ఆ ప్రాంతాన్ని గురించిన వివరాలను తెలుసుకునే ప్రయత్నం చేయండి. తప్పుడు నిర్ణయం తీసుకున్నట్లయితే, మరలా దానిని సరిదిద్దుకునే అవకాశం లభించదు.
- ఆదాయం ఖచ్చితంగా లభిస్తున్నప్పుడు, ఖర్చులను అధికంగా చేయడమో, జీవనశైలిని మార్చుకోవడమో చేయవద్దు. అధికముగా పొదుపు చేయండి. ఆదాయము తగ్గుతున్నప్పుడు, ముందుగా ఖర్చులు తగ్గించుకునే ప్రయత్నం చేయండి. కుదరని పరిస్థితులలో పొదుపు చేయడాన్ని తగ్గించుకోండి.
- కొంతమంది నెలసరి జీతాన్ని అందిస్తుండే భద్రతతో కూడిన పనిని వదిలేసి, సొంతగా వ్యాపారాన్ని చేయడాన్ని మొదలుపెడుతుంటారు. కొంతమంది వ్యాపారాన్ని వదిలేసి, ఉద్యోగములో చేరుతుంటారు. ఇటువంటి నిర్ణయాలను బాగా ఆలోచించిన పిదపే అమలుపరచాలి.
- స్నేహితులకు పార్టీ ఇవ్వడం, బంధువులకు బహుమతులను అందించడం వంటి విషయాలలో ఆడంబరాలు వద్దు.
- పెళ్ళీడు వయస్సుకు చేరుకున్నందువలన వెంటనే పెళ్ళి చేసుకోవాలనుకోవడం సరైన నిర్ణయం కాదు. కుటుంబాన్ని నిర్వహించేందుకు తగిన ఆదాయము, ఆర్థికబలము వంటివే పెళ్ళికి ప్రధాన అర్హతలు.
- ‘అప్పు అనుబంధాన్ని బద్దలు కొడుతుంది’ అనేది దీర్ఘానుభవముతో చెప్పబడిన వాక్యం. ఆత్మీయ బంధువులు మరియు స్నేహితులకు అప్పులు ఇవ్వడం, తీసుకోవడమనేది వద్దు. డబ్బులకు సంబంధించిన లావాదేవీలను నిజాయితీపరులతోనే చేయండి. మానసిక ప్రశాంతతను కోల్పోయే అవకాశం ఏమాత్రం ఉండదు. ●




mrithu®
super soft towels
by RAMRAJ


UNIBRO®
Athleisure • Innerwear
From the house of
RAMRAJ


RAMRAJ ©
CULTURE CLUB®
MATCHING DHOTIS • SHIRTS
Perfect Match
For Every Occasion


RAMYYAM®
SAREES • KURTIS
From the house of
RAMRAJ

మీ ఇంటికే రావలెనా? రావాలనుకుంటున్నారా?

# తేటతెలుపు

## చందాదారులుగా మారిపోండి!



'ఉన్నతమైన భావనలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించాలి' అనే గొప్ప లక్ష్యంతో అత్యంత విలువైన వ్యాసాలను వరుసక్రమంలో ప్రచురిస్తోంది తేటతెలుపు. ఈ మాసపత్రిక ప్రతి ఒక్క కుటుంబంలో భద్రంగా పెట్టుకునే బొక్కెసంలాగ విరాజిల్లుతోంది.

**ఒక సంవత్సర చందా రూ.200**
**రెండు సంవత్సరాల చందా రూ.380**

చెక్కు/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపించవచ్చు **VENMAII** అనే పేరిట చెక్కు/డి.డి పంపించవచ్చు. వెనుక మీ పేరు, చిరునామాను వ్రాయండి.

లేక

VENMAII అనే బ్యాంకు ఖాతాకు (A/C No : 1809135000000299, Karur Vysya Bank, Tirupur SR Nagar Branch - IFSC : KVBL0001809) డబ్బును చెల్లించి, దాని యొక్క నకలు ప్రతిని ఫారంతో పాటు పంపించాలి.

- మనియార్డర్లు స్వీకరించబడవు.
- రామ్‌రాజ్ షోరూములన్నింటిలో మీ చందాలను చెల్లించవచ్చు.


**VENMAII**
10, Sengunthapuram, Mangalam Road, Tirupur-641604.
email: venmaii@ramrajcotton.net


**చందాలను చెల్లించేందుకు, తేటతెలుపు పత్రికలను మొత్తంగా కొనుక్కునేందుకు సంప్రదించండి :**
**ఫోన్ :**
**0421–4304106, 98422 74137**

## ఒకే నిముషంలో తేటతెలుపు చందాదారులుగా మారిపోవచ్చు!

మీ చందాను PhonePe G Pay Net transfer ద్వారా చెల్లించండి.

UPI పరివర్తన ద్వారా మొబైల్ ఫోన్ ద్వారా వెన్‌మై బ్యాంకు ఖాతాకు చందా మొత్తాన్ని చెల్లించవచ్చు. వెన్‌మై UPI id: kvbupiqr.75626@ kvb

Bharat QR code సౌకర్యము ఉన్న మొబైల్ బ్యాంకింగ్ యాప్ ఉన్నవారు, అందులో ఇక్కడ ఉన్న వెన్‌మై బ్యాంక్ ఖాతా QR code - ను స్కేన్ చేసి చందా చెల్లించవచ్చు.

డబ్బు చెల్లించినందుకుగాను బ్యాంకు సమాచారాన్ని Forward చేయండి. దానితోపాటూ మీ యొక్క పూర్తి చిరునామాను, మీ చరవాణి ద్వారా వాట్సాప్ చేయండి. చరవాణి సంఖ్య : 98422 74137

**బ్యాంకు ఖాతా వివరాలు : Venmaii**
**A/C No: 1809135000000299**
**Karur Vysya Bank,Tirupur SR Nagar Branch**
**IFSC Code: KVBL0001809.**

## విద్యార్థి/విద్యార్థినులకు ప్రత్యేక తగ్గింపు



(6 వ తరగతికి పైగా చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ తగ్గింపు అందించబడుతోంది. చందాను చెల్లిస్తున్నప్పుడు విద్యార్థినీవిద్యార్థుల గుర్తింపు అట్ట యొక్క నకలు ప్రతిని జతచేసి పంపించాలి).

| ఒక సంవత్సర చందా : | రెండు సంవత్సరాల చందా : |
|---|---|
| రూ. ~~200~~ రూ.125 మాత్రమే. | రూ. ~~380~~ రూ.250 మాత్రమే. |

## సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక తగ్గింపు



(60 యేళ్ళు పైబడినవారికి ఈ తగ్గింపు అందించబడుతోంది. పుట్టినతేదికి సంబంధించిన తగిన ఆధారంతో కూడిన నకలు ప్రతిని జత చేసి పంపించాలి).

| ఒక సంవత్సర చందా : | రెండు సంవత్సరాల చందా : |
|---|---|
| రూ. ~~200~~ రూ.125 మాత్రమే. | రూ. ~~380~~ రూ.250 మాత్రమే. |

**రామ్‌రాజ్ షోరూములలో రూ.10,000 లకు పైగా దుస్తులను కొనుక్కునేవారికి**
**ఒక సంవత్సర చందా బహుమతిగా అందించబడుతుంది.**



# శ్రద్ధాభక్తులతో గమనించాల్సిన అప్పు నియమాలు!

తల్లి దగ్గరకు పరుగులు పెట్టుకుంటూ వచ్చిన కూతురు, రొప్పుతూ, ''అమ్మా, నువ్వు బ్యాంకులో అప్పు తీసుకోబోతున్నావట... అది వద్దమ్మా''అని చెప్పింది. అందుకు ఆ తల్లి, ''ఎందుకు?''అని ప్రశ్నించింది.

''అప్పు తీసుకోవడమనేది ప్రమాదమే కదా? అది మనలను కష్టాలలోకి నెట్టేస్తుంటుంది. అప్పులు ఇస్తోన్న బ్యాంకు అధికారులు చక్కగా ఏ.సి. గదుల్లో కూర్చుని అసలుతోపాటు వడ్డీని కూడ సంపాయిస్తున్నారు. మన డబ్బులన్నింటినీ లాగేసుకుంటున్నారు''అని చెప్పింది కూతురు.

ఆ తల్లి నిదానంగా తన కూతురికి వివరించి చెప్పింది. ''లేదమ్మాయ్, నేను కుట్టుపనులను చేస్తున్నాను కదా? ఇప్పుడు చాలా ఆర్డర్లు వస్తున్నాయి. ఇంకా ఏడెనిమిది కుట్టుమిషన్లను కొని, ఇంకా అభివృద్ధి చేద్దామనుకుంటున్నాను. పెద్ద ఇంటిని బాడుగకు తీసుకోవాలి. కుట్టుమిషన్లను కొనాలి. ఇన్ని డబ్బులు మన దగ్గర లేకపోవడం వల్లనే కదా, అప్పు తీసుకుంటున్నాం. చెప్పాలంటే, ఈ అప్పు అనేది మన అభివృద్ధికి బ్యాంకు అందిస్తోన్న అవకాశం. అర్థమవుతోందా?''

''సరే, మరి వాళ్ళు వడ్డీ ఎందుకు వసూలు చేస్తున్నారు?''

''అంగడికి వెళ్ళి, అన్నింటినీ డబ్బులను చెల్లించే కదా కొనుక్కుంటున్నాం. ఏదీ ఊరకనే దొరకదు అమ్మాయ్. ఇతరులు పొదుపు చేస్తోన్న డబ్బులను బ్యాంకు మనకు అందిస్తోంది. మన దగ్గర వడ్డీని వసూలు చేసి, పొదుపు చేసినవారికి వడ్డీని చెల్లిస్తుంటారు. ఇదొక వృత్తి. అర్థమవుతోందా?''

''అయితే, అప్పు తీసుకోవడం తప్పు అని అంటున్నారే?''

''అప్పు ఎందుకు తీసుకుంటున్నామనే విషయాన్ని పరిశీలించాలి. మనం అభివృద్ధి చెందేందుకు అప్పు చేయడంలో తప్పు లేదు. ఆడంబర ఖర్చులకోసం అప్పులు చేయడమే తప్పు!''అంటూ ఆ తల్లి వివరించగా, కూతురు విషయాన్ని అవగతం చేసుకుంది.

దేశాలే అప్పులను తీసుకుంటున్నప్పుడు, అప్పులు లేకుండా గృహనిర్వహణ కష్టంగానే ఉంటుంది. ప్రతిరోజూ వస్తుండే చరవాణి పిలుపులు,'క్రెడిట్‌కార్డుకావాలా?','పర్సనల్‌లోన్‌కావాలా?'అంటూ గేలాలను విసురుతుంటాయి. శ్రద్ధాభక్తులతో ఉంటుండేవారు, ఈ ఋణసదుపాయాలను తగినవిధంగా ఉపయోగించుకుంటుంటారు. ఋణసదుపాయాలను తప్పుగా ఉపయోగించుకుంటుండేవారు అప్పుల ఊబిలో మునిగిపోతుంటారు. అప్పును తీసుకునే విషయంలో ఏవిధంగా ఉండాలి? అందుకు కొన్ని నియమాలు :

- మీరు తిరిగి చెల్లించగలిగే స్థాయికే అప్పును తీసుకోండి. మీ నెలసరి ఆదాయంలో, అప్పును తిరిగి చెల్లించే నెలసరి వాయిదా ఎంత అనే విషయాన్ని లెక్కించండి. ఆదాయంలో 50 శాతానికిపైగా అప్పుకు సంబంధించిన వాయిదాలను చెల్లిస్తున్నట్లయితే, మీరు కుటుంబ నిర్వహణకు నానాఇబ్బందులు పడాల్సివుంటుంది.
- ఏ అప్పును తీసుకున్నప్పటికీ, దానిని తిరిగి చెల్లించే వాయిదాలకాలం తక్కువగా ఉండేవిధంగా చూసుకోండి. ఇంటిని కట్టుకునేందుకు అప్పు తీసుకుంటున్నారు. అది 15 సంవత్సరాలకు బదులుగా 20 సంవత్సరాలలో తిరిగి చెల్లించేవిధంగా ఉన్నట్లయితే, నెలసరి వాయిదా చెల్లింపు తక్కువగా ఉంటుంది. అయితే ఎక్కువ వడ్డీని చెల్లించినట్లవుతుంది. అయితే 15 సంవత్సరాలలో అప్పు ముగించినట్లయితే, నెలనెల అధికమొత్తములో వాయిదాలు చెల్లించినట్లవుతుంది. త్వరితంగా అప్పు నుంచి బయటపడుతుంటారు.

● ఏ అప్పునైనా తిరిగి చెల్లించడంలో క్రమశిక్షణను పాటించాలి. క్రెడిట్ కార్డుకు డబ్బును చెల్లించడం కావచ్చు, ఇంటి అప్పు వాయిదా కావచ్చు, చెల్లించాల్సిన గడువు తేదీని మరువరాదు. చెల్లించడంలో ఆలస్యం చేసినట్లయితే, నెలసరి వాయిదాలను చెల్లించడంలో ఆలస్యం జరిగినట్లయితే, మీ యొక్క అప్పు రేటింగ్ బాధింపుకు లోనవుతుంటుంది. ఒక్కొక్కరూ తాము తీసుకున్న అప్పును ఏవిధముగా చెల్లిస్తున్నారనే దానిని అనుసరించి వారికి ఈ రేటింగ్ అందించబడుతుంటుంది. 'సిబిల్' స్కోర్ అనబడే దీనిని పరిశీలించిన పిదపే బ్యాంకులు అప్పులను ఇస్తుంటాయి. ఒకరి యొక్క సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్నట్లయితే, అతనికి భవిష్యత్తులో అవసరమైనప్పుడు అప్పు లభించదు.

● దేనికోసం అప్పు తీసుకుంటున్నామనే విషయంలో తగిన శ్రద్ధాభక్తులతో ఉండండి. అప్పు తీసుకుని ఇల్లు కట్టుకోవచ్చు, ఇంటి స్థలాన్ని కొనుక్కోవచ్చు. విద్యాసంబంధ ఋణాన్ని తీసుకుని, పిల్లలను చదివించవచ్చు. అప్పు తీసుకుని పెండ్లి చేయవచ్చు. పరిశ్రమ లేక వ్యాపార అవసరాలకోసం అప్పులు చేయవచ్చు. ఇటువంటి




అప్పుల ద్వారా మీరు ఆస్తిని సమకూర్చినట్లవుతుంది. లేకపోతే కుటుంబబాధ్యతను నెరవేర్చుతున్నారు. అయితే, అప్పు తీసుకుని కుటుంబంతోపాటు విదేశీ పర్యటనలు చేయడం ఆడంబరం.

● భవిష్యత్తుకోసం పొదుపు మరియు పెట్టుబడులను పెట్టడమనేది అత్యంతావశ్యకమే. కానీ, అప్పు తీసుకుని ఆవిధంగా చేయరాదు. కొంతమంది అప్పు తీసుకుని డబ్బులను ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో వేస్తుంటారు. కొంతమంది స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడి పెడుతుంటారు. అప్పుకు చెల్లిస్తోన్న డబ్బులను లెక్కించినట్లయితే, ఫిక్స్‌డ్ డిపాజిట్ పెద్దగా లాభాన్ని అందించదనే విషయం అవగతమవుతుంటుంది. స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడి పెట్టినట్లయితే ఒక్కొక్కసారి పెట్టుబడి పెట్టిన డబ్బులు మాయమైపోతుంటాయి. ఇటువంటి పెట్టుబడుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

● ఇంటి అప్పు, కారు అప్పు అంటూ కొన్ని లక్షల రూపాయలను అప్పుగా తీసుకుంటున్నప్పుడు, మరచిపోకుండా సదరు అప్పుకు ఒక భీమా పథకాన్ని చేయించుకోవాలి. ఇది అదనపు ఖర్చే. అయినప్పటికీ, అప్పు తీసుకున్న వ్యక్తికి ఎదురుచూడని కష్టాలు ఎదురైనప్పుడు, వాయిదాలు చెల్లించాల్సిన భారం కుటుంబసభ్యుల తలలపై పడదు.




ఆ విషయాన్ని జీవితభీమా సంస్థ చూసుకుంటుంది.

● ఒక బ్యాంకులో పెద్ద మొత్తంలో అప్పు తీసుకునివుంటారు. ''దానికంటే మా దగ్గర వడ్డీ తక్కువ. ఆ అప్పును మా సంస్థకు మార్చుకోండి'' అని ఆశ చూపిస్తుంటారు. అయితే, ఈవిధంగా ఒక బ్యాంకు నుంచి అప్పును ఇంకొక బ్యాంకుకు మార్చుతున్నప్పుడు, కొన్ని బ్యాంకులలో అపరాధ రుసుము వసూలు చేయబడుతుంటుంది. ఆ విషయాలను గురించి స్పష్టముగా తెలుసుకున్న పిదపే, మార్చే ప్రయత్నాన్ని చేయాలి.

● ఎటువంటి అప్పు తీసుకున్నప్పటికీ, అందుకు సంబంధించిన నియమ నిబంధనలను గురించి స్పష్టంగా తెలుసుకోవాలి. చిన్న చిన్న అక్షరాలుగా ముద్రించబడిన నియమనిబంధనలను సరిగ్గా చదువకుండా అప్పు తీసుకున్నట్లయితే, తదనంతరకాలంలో అవస్థలు పడవలసివుంటుంది.

● ఎక్కువగా అప్పులు చేసినట్లయితే, అధికవడ్డీని మ్రింగుతుండే అప్పును ముందుగా త్వరితంగా చెల్లించేందుకు ప్రయత్నించండి. దానిని తీర్చేందుకు తక్కువ వడ్డీకి వేరొక అప్పును చేయవచ్చు. తప్పు కాదు. అయితే, పర్సనల్ లోన్ వంటి అధికవడ్డీతో కూడిన అప్పును తీసుకుని, తక్కువవడ్డీతో కూడిన ఇంటి అప్పును తీర్చేయాలని అనుకోవద్దు.

● విశ్రాంత జీవితానికి అంటూ చేస్తుండే పొదుపు మొత్తాన్ని వేరే ఖర్చులకు ఉపయోగించవద్దు. దానికి బదులుగా అప్పు చేయవచ్చు. తప్పు కాదు. ఎందుకంటే, విశ్రాంత జీవితంలో మీరు ఎటువంటి అప్పును తీసుకునేందుకు కుదరదు. కాబట్టి, ఈ విషయమై ముందుగానే తగిన జాగ్రత్తలను పాటించాలి. ●



# నిండుసంపద అందించే నాలుగు హార్మోనులు!

వైద్యులు ఒక విషయాన్ని మరువకుండా చెబుతుంటారు. ''మనుషులు మానసిక తృప్తితో, సంతోషానందాలతో జీవించేందుకు నాలుగు హార్మోన్లే ప్రధాన కారణం. ఒకరు ఎటువంటి పరిస్థితుల మధ్య జీవించినప్పటికీ... ఈ హార్మోనులు తగినంత స్థాయికి స్రవించేందుకు అవసరమైన విషయాలను చేస్తే చాలు, సంతోషానందాలు, మానసికతృప్తి లభిస్తుంటాయి.

ఆ నాలుగు హార్మోనులు...ఎండోర్ఫిన్, డోపమైన్, సెరటోనిన్, ఆక్సిడోసిన్. పలికేందుకు కష్టమైన పదాలుగా ఉన్నప్పటికీ, ఇవి లభించేందుకు మనం పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదు.

- మనంశారీరకవ్యాయామాన్నిచేస్తున్నప్పుడు, మనశరీరంలో ఎండోర్ఫిన్ హార్మోన్ స్రవించబడుతుంటుంది. రోజూ అరగంటసేపు నడక వ్యాయామం లేక శారీరక వ్యాయామాన్ని చేసినట్లయితే, తగినంతస్థాయిలో ఎండోర్ఫిన్ స్రవించబడుతుంటుంది. మనసారా నవ్వుతున్నప్పుడు కూడ ఈ హార్మోన్ అధికంగా స్రవించబడుతుంటుంది. హాస్యభరిత సన్నివేశాలను చూడటం, చదవడం అనేవి దీనికి సాయపడుతుంటాయి. మానసికఒత్తిడిని మరియు ఒంటినొప్పులను మరచిపోయే విధంగా చేస్తుండే హార్మోన్ ఇది.

- రెండవ హార్మోన్ డోపమైన్. చిన్న పనో, పెద్ద పనో, దానిని ముగించగానే 'హమ్మయ్యా'అనే తృప్తి మనస్సులో ఏర్పడుతుంటుంది కదా! అప్పుడు ఈ హార్మోన్ స్రవించబడుతుంటుంది. 'ఈ పనిని మీరు చాలా చక్కగా చేశారు'అంటూ ఎవరైనా మిమ్మల్ని పొగిడినప్పుడు, మీ శరీరంలో ఎక్కువగా డోపమైన్ స్రవించబడుతుంటుంది. ఆశించిన నగలను కొనుక్కున్నప్పుడు, ఇష్టమైన దుస్తులను కొనుక్కున్నప్పుడు, పండుగరోజులలో పారంపర్య దుస్తులను ధరించినప్పుడు, అనుకున్న వస్తువును కొనుక్కున్నప్పుడు...ఈ హార్మోన్ స్రవించబడుతుంటుంది.

- ఏ పనినైనా తృప్తికరంగా చేయడం, ఎదుటివారి ప్రశంసలను పొందడం, కొరుకున్నవస్తువులను కొనగలిగేస్థాయికి జీవితంలో అభివృద్ధి చెందడమనేవి ఈ హార్మోన్‌ను సులభంగా స్రవింపజేస్తుంటాయి.

- మూడవ హార్మోన్ సెరటోనిన్. కరుణతో, ఆప్యాయతానురాగాలతో ఇతరులకు సాయం చేస్తున్నప్పుడు ఈ హార్మోన్ స్రవించబడుతుంటుంది. డబ్బులను అందించి సాయపడినప్పుడే ఇది లభిస్తుందనేమీ లేదు. ఉన్నవారు ధనసాయాన్ని చేయవచ్చు. లేనివారు వేరేవిధముగా సాయాలను చేయవచ్చు. చిరునామాను వెదుకుతూ తిరుగాడుతోన్న ఒక వ్యక్తికి, సదరు చిరునామా ఇంటిని చూపించడం కూడ ఒకవిధమైన సాయమే. ఉద్యానవనాలలో అక్కడక్కడ పోగైన చెత్తను తీసి, చెత్తబుట్టలలో వేయడమనేది కూడ సమాజానికి చేస్తోన్న సేవే. రహదారుల ప్రక్కన చెట్లను నాటడం కూడ సేవే. ఎటువంటి స్వార్థ చింతన లేకుండా సమాజానికీ, ప్రకృతికి ఒక మంచి పనిని చేస్తున్నప్పుడు, ఈ హార్మోన్ అధికంగా స్రవించబడుతుంటుంది.

- నాలుగవ హార్మోన్ ఆక్సిటోసిన్. ఇతరులతో సాన్నిహిత్యంగా ప్రవర్తిస్తున్నప్పుడు ఈ హార్మోన్ స్రవించబడుతుంటుంది. ఒకచిన్నారిని ఎత్తుకుని బుజ్జగిస్తున్నప్పుడు, ఎన్నో రోజుల తరువాత కలుసుకున్న స్నేహితులతో మనసారా మాట్లాడుతున్నప్పుడు, వ్యథాభరితులైపోయిన బంధువులను ఆదరణతో స్వాంతన పరుస్తున్నప్పుడు, నూతన వ్యక్తులతో కరచాలనం చేస్తూ పరిచయం చేసుకుంటున్నప్పుడు ఈ హార్మోన్ స్రవించబడుతుంటుంది.

కాబట్టి నిండు సంపదతో జీవించేందుకు ఈ నాలుగు విషయాలనుపాటించండి. రోజూ శారీరకవ్యాయామం, మానసికతృప్తిని పొందే విధంగా పనిచేయడం, ఆప్యాయతానురాగాలతో సేవ చేయడం, సాన్నిహిత్యంతో ప్రవర్తించడం. ●

ప్రపంచంలో మొదటి వరుస ధనవంతులలో ఒకరు ఎలాన్ మస్క్. పెట్టుబడులకు సంబంధించిన ఒక కార్యక్రమంలో ఒకతను ఆయనతో, ''మీరు ప్రపంచంలో గొప్ప ధనవంతులు. ఒక నిరుపేదను మీ కూతురు పెళ్ళి చేసుకోవాలని ఇష్టపడితే మీరు ఒప్పుకుంటారా?'' అని అడిగాడు. ఆ ప్రశ్నను వినిన ఎలాన్ మస్క్ చిరునవ్వులను చిందిస్తూ, 'ఎవరు పేద... ఎవరు ధనవంతులు?'అనే విషయాన్ని అందరికీ అర్థమయ్యేవిధంగా చెప్పిన అద్భుతమైన జవాబు ఇక్కడ...

''తన దగ్గర అధికమైన డబ్బులను పెట్టుకున్న వ్యక్తి ధనవంతుడు కాదు. తన ప్రయత్నంతో సంపద ప్రోగుచేస్తుండేవారే ధనవంతుడు. ఇతరుల దగ్గర డబ్బులు ఉన్నప్పటికీ, వారు పేదవారే! ఉదాహరణకు, ఒకతనికి లాటరీ చీటి ద్వారా కొన్ని కోట్ల రూపాయలు బహుమతిగా లభిస్తున్నాయి. ఒకేరోజులో అతని చేతికి ఎంతో డబ్బు వచ్చి చేరుతోంది. అయినప్పటికీ అతను పేదవాడే. ఎందుకంటే, సంపదను ప్రోగుచేయడం అతనికి తెలియదు. అందుకనే లాటరీలో కోటీశ్వరులుగా మారిపోయినవారిలో 90% మంది ఐదు సంవత్సరాలలో మొత్తం డబ్బులను కోల్పోయి, చేతిలో చిల్లిగవ్వ లేకుండా ఉంటున్నారు.

ఒక ధనవంతుడు తన చేతుల్లో ఒక్కపైసా కూడ లేకుండా ఉండవచ్చు. చాలామంది అలాగే ఉంటున్నారు. ఏదో ఒక సమయంలో వ్యాపారం లేక పరిశ్రమలో జరిగే పొరపాటు వలన, తమ పెట్టుబడులను కోల్పోయి, పెద్ద అప్పులభారంతో నిలబడుతున్నారు. అయితే వారు డబ్బుల విషయంలో తమ యొక్క తెలివితేటలను, అనుభవాన్ని ఉపయోగించి, మరలా ధనాన్ని ప్రోగుచేస్తున్నారు. సదరు బుద్ధికుశలతే వారి యొక్క సంపద.

చదువును అభ్యసించి, ఏదో ఒకరంగములో ఉత్తీర్ణులై, నిరంతర శిక్షణతో తన యొక్క ప్రతిభాపాటవాలను అభివృద్ధి పరుచుకుంటుండే వ్యక్తి ధనవంతునిగా మారిపోతుంటాడు.

'నాకు ఎదురౌతోన్న సమస్యలన్నింటికీ ప్రభుత్వమే ప్రధాన కారణం' అంటూ విమర్శిస్తూనే ఒక మూలన ఉండిపోతుండేవారు, పేదవానిగానే ఉంటుంటారు.

'దీనిని చేస్తే ప్రకాశవంతమైన భవిష్యత్తు లభిస్తుంటుంది'అంటూ ఏదో ఒక సమాచారం... 'ఈ శిక్షణను పొందినట్లయితే మంచి అవకాశాలు లభిస్తాయి'అనే మార్గనిర్దేశం... ఇవన్నీ వెదుకుతుండేవారు ధనవంతులుగా మారిపోతుంటారు. 'ఎవరైనా నాకు డబ్బులు అందిస్తేనే నేను పురోగమించేందుకు కుదురుతుంది'అని భావిస్తుండేవారు ఎప్పటికీ పేదవారుగానే ఉండిపోతుంటారు. ఇక్కడ డబ్బు అనేది సమస్య కాదు. డబ్బును ప్రోగుచేసే బుద్ధికుశలత, మానసిక స్థితి ఉన్నదా అనేదే ప్రశ్న.

ఒక బ్యాంకులో ఒకతను కాపలాదారునిగా పనిచేస్తున్నాడు. ఒక రోజు బ్యాంకు ఏ.టి.యం మెషీన్‌లో డబ్బులను పెట్టేందుకు వచ్చిన అధికారులు, గడప దగ్గర పొరపాటున కొన్ని లక్షలరూపాయలను వదిలేసి వెళ్ళిపోయారు. ఆ డబ్బులను కాపలాదారుడు చూశాడు. వెంటనే సదరు కాపలాదారుడు ఆ డబ్బులను భద్రంగా తీసుకెళ్ళి బ్యాంకు మేనేజర్‌కు అప్పగించాడు. 'బ్రతుకనేర్వనివాడు'అంటూ ఇతరులు అతడిని హేళన చేయవచ్చు. కానీ, 'ఇవి మన డబ్బులు కాదు. ఈ డబ్బులను మనం తీసుకోకూడదు'అనే భావన అతని మనస్సులో బలంగా ఉంది. అతను పెద్దగా డబ్బులను సంపాయించలేకపోయినప్పటికీ, అతను ఎంతో గొప్ప ఐశ్వర్యవంతుడు. భవిష్యత్తులో సదరు బ్యాంకు అధికారులే అతడిని వేరే ఉద్యోగములో నియమించవచ్చు. ఆ ఉద్యోగంలో తన ప్రతిభాపాటవాలతో మరింత ఉన్నత పదవిని అందుకోవచ్చు. మంచి జీతాన్ని పొందవచ్చు. అది తప్పుడు మార్గంలో బ్యాంకు డబ్బులను తీసుకోకూడదని భావించిన డబ్బులకంటే అధికముగా ఉంటుంది.

ఐశ్వర్యం అనేది ఋజువర్తనతో కూడిన మానసిక స్థితే. ఆవిధమైన వ్యక్తులకు డబ్బులు వాటంతటకు అవే లభిస్తుంటాయి!'' ●

# ఎవరు నిరుపేదలు... ఎవరు ధనవంతులు?



# చిట్టిపొట్టి చిన్నారులకు పరిపూర్ణ సంపద అందించండి!




సహానాకు, అమెరికానుంచి వచ్చిన మేనమామ ఒక పెద్ద క్రేయాన్ బాక్స్‌ను బహుమతిగా అందించాడు. అందులో 36 రంగుల పెన్సిళ్ళు ఉంటాయి. చిత్రాలకు ఆ క్రేయాన్‌లతో రంగులు అద్దినట్లయితే, రంగులలో మైనం పూసినట్లుగా తళ తళ మెరుస్తుంటాయి. బంగారపు రంగు క్రేయాన్, వెండి రంగు క్రేయాన్ అంటూ అన్నీ ఆ పెట్టెలో ఉన్నాయి. ఆమె తరగతిలో ఏ ఒక్కరి దగ్గర ఆవిధముగా రంగుల క్రేయాన్‌లు లేవు.

ఒకరోజు తరగతి ఉపాధ్యాయిని, ''మీకు నచ్చిన దానిని చిత్రించి చూపించండి''అని చెప్పింది. వెంటనే సహానా ఒక సముద్రతీరాన్ని చిత్రించడం మొదలుపెట్టింది. గత సంవత్సరం ఎండాకాలపు సెలవురోజులలో తను వెళ్ళిన ప్రదేశమే కాబట్టి, చక్కగా జ్ఞాపకం ఉండటము వలన అందముగా చిత్రీకరించింది. తన దగ్గరున్న రంగులన్నింటినీ ఆ చిత్రానికి పూసింది.

ప్రక్కనే వున్న మీనా, అందమైన డిజైన్లను చిత్రీకరించింది. పువ్వులు పుష్పించినట్లయితే, ఆకాశములో సూర్యుడు ఉండాలి. కానీ, సూర్యుడిని చిత్రీకరించేందుకు మీనా దగ్గర పసుపురంగు పెన్సిల్ లేదు. కలతతో చిత్రాన్ని చిత్రీకరించలేక విచార వదనముతో కూర్చుండిపోయింది. ఆ విషయాన్ని గమనించిన సహానా, తన దగ్గరున్న బంగారపు రంగు పెన్సిల్‌ను అందించింది. ''నీ డ్రాయింగ్ సూపర్‌గా ఉంది. ఈ కలర్‌తో సూర్యుడిని చిత్రీకరిస్తే, ఇంకా చాలా బాగుంటుంది''అంటూ అందించింది. మీనా సంతోషముతో బొమ్మను గీసి, ముగించింది.

అన్నీ చిత్రాలను చూసిన ఉపాధ్యాయిని, చివరగా మీనా చిత్రానికి ప్రథమ బహుమతిని ప్రకటించింది. సహానా ఆ విషయమై ఏమాత్రం ఈర్ష్యపడకుండా చప్పట్లు కొడుతూ ఆనందించింది. వెంటనే మీనా లేచి నిలబడి, ''ఈ బహుమతిని సహానాతో పంచుకుంటాను టీచర్. తను పెన్సిల్‌ను ఇవ్వకపోయినట్లయితే, నేను ఈ బహుమతిని పొందేదానిని కాదు''అని చెప్పింది. ఆ ఇద్దరు చిన్నారుల మంచి పద్ధతులను చూసిన ఉపాధ్యాయిని సంతోషానందభరితురాలైపోయింది.

పిల్లలకు డబ్బులను పొదుపు చేయడాన్ని గురించి నేర్పించినట్లయితే, మంచి పద్ధతులను పరిపూర్ణ సంపదలాగ ప్రోగు చేసేందుకు చిన్నవయస్సు నుంచే నేర్పించాలి. ప్రేమాభిమానాలు, శ్రద్ధ, స్నేహం, మర్యాద వంటివాని ద్వారా ఎటువంటి ప్రతిఫలాన్ని ఎదురుచూడకుండా, అందరితో పంచుకోగల మంచి పద్ధతులు వారికి అలవాటు చేయాలి. ఎవరికైనా డబ్బులను ఇస్తే, కొంచెం వడ్డీతో తిరిగి లభిస్తుంటుంది. అయితే, ఇటువంటి మంచి పనులను ఇతరులకు చేసినట్లయితే, ఎన్నో రెట్లు పెరిగి, తిరిగి మనకు లభిస్తుంటుంది.

డబ్బులను సంపాయించేందుకు, పొదుపు చేసేందుకు వయస్సు అవసరమవుతుంటుంది. ఆవిధంగా చేర్చిపెట్టిన డబ్బులు అలాగే భద్రంగా ఉంటాయని చెప్పేందుకు కుదరదు. అయితే, మంచి పద్ధతులను బాల్యప్రాయంలోనే సంపాయించడాన్ని మొదలుపెట్టాలి. అవి ఎప్పుడూ తగ్గిపోవు. కనిపించకుండా పోవడమనేది జరుగదు.

**పిల్లలకు తల్లిదండ్రులు ఎలాగ ఈ పరిపూర్ణ సంపదను అందించేందుకు కుదురుతుంది :**

- బంధుమిత్రులతో ఆప్యాయతానురాగాలతో ప్రవర్తిస్తుండే తల్లిదండ్రులు, ఆ యా గుణగణాలను తమ పిల్లలకు పరిపూర్ణ సంపదలాగ అందిస్తుంటారు. తోటి

మనుషులపట్ల మాత్రమే కాకుండా, మిగతా జీవజాలాలపట్ల కరుణతో ప్రవర్తించడాన్ని అలవాటు చేయండి. పిచ్చుకలకు మంచినీళ్ళను అందించడం, కాకులకు అన్నం పెట్టడం, సీతాకోకచిలుకలను చూస్తూ ఆనందించడం అంటూ ప్రకృతిని ఆస్వాదించేవిధంగా చేయండి.

- కొంతమంది బంధువులు మనకు నచ్చని విషయాలను గురించి మాట్లాడుతుంటారు. కొంతమంది స్నేహితులు విసుగు కలిగించేవిధంగా ప్రవర్తిస్తుంటారు. కొన్ని బంధాలతో అభిప్రాయభేదాలు ఏర్పడుతుంటాయి. వీటన్నింటినీ దాటుకుని, అందరితో కలగలసిపోయే లక్షణం తల్లిదండ్రులకు ఉన్నట్లయితే, అది పిల్లల మనస్సులలో బలముగా ముద్రితమవుతుంటుంది. బంధుమిత్రులతో ఏర్పడుతుండే అభిప్రాయభేదాలను మరింత పెద్దవిగా చేస్తూ తల్లిదండ్రులు ప్రవర్తించినట్లయితే, మనలను ఓడించేవిధంగా పిల్లలు మరింత దారుణంగా తయారవుతుంటారు. ఆటపాటలలో ఎదురవుతుండే తగాదాలను కూడ భూతాకారంగా మార్చివేస్తూ, ''పక్కింటివాడు డేంజరెస్ ఫెలో. వాడిని ఇకమీదట మనింటికి రానీయకండి. ఏ చేస్తానో చూడండి'' అంటూ గర్జిస్తుంటారు. సహనంతో ప్రవర్తించడం, పట్టువిడుపులు, అందరితో కలగలసిపోతుండే లక్షణాలను పిల్లలకు అలవాటు చేయండి.



- సాధారణంగా పిల్లలు అన్నింటినీ 'నాకు మాత్రమే' అనే భావనను కలిగివుంటుంటారు. తమ బొమ్మలను ఎవరికైనా అందించి ఆడుకునేందుకు ఏమాత్రం ఇష్టపడరు. ఎదుటివారికి ఎటువంటి ఇబ్బందులను కలిగించకుండా, దేనినైనా తల్లిదండ్రులు అందిస్తుండటాన్ని చూసిన పిల్లలు, అదేవిధంగా మారిపోతుంటారు. తాము కూడ తమ తల్లిందండ్రులవలె ఎదుటివారికి తగిన సమయములో సాయపడాలనే విషయం వారి మనస్సులలో బలంగా ముద్రితమైపోతుంటుంది. ఇంటికి బంధువుల పిల్లలు వచ్చినప్పుడు, ఏమాత్రం సందేహించకుండా తన బొమ్మలను వారితో పంచుకుని ఆటలాడుతుంటారు. దేనినైనా, ఎవరితోనైనా పంచుకునే విశాలహృదయం కలిగినవారుగా మారిపోతుంటారు.

- పెద్దలను గౌరవించే పద్ధతి చిన్నప్పట్నుంచి అలవాటు చేయడమనేది మంచిది. వయస్సులో పెద్దవారిని తల్లిదండ్రులు మర్యాదపూర్వకముగా గౌరవించడాన్ని చూసిన పిల్లలు, ఇతరులను గౌరవప్రదముగా చూస్తుంటారు. అదేవిధముగా తల్లిదండ్రులు తప్పుడు మాటల్ని ఉపయోగించకుండా, గౌరవప్రదంగా సంభాషించినట్లయితే, పిల్లలు కూడ అదేవిధంగా మారిపోతుంటారు. కోపావేశంతో బూతుమాటలను మాట్లాడుతుండే పెద్దలు, తమ ఇంటి పిల్లలకు దారుణమైన ముందస్తు ఉదాహరణలుగా మారిపోతుంటారు.

- క్రమశిక్షణను పాటించడం, తమకు చెందిన వస్తువులను వాటికోసం ప్రత్యేకించిన అరలలో పెడుతుండే అలవాటు, చదువు, భోజనం చేసే సమయం, ఆటలు మొదలైన విషయాలలో సమయపాలనను వారికి అలవాటు చేసి, క్రమశిక్షణతో ప్రవర్తించేవిధంగా చేయాలి.

- ఎదుటివారు మాట్లాడుతున్నప్పుడు అడ్డుపడి మాట్లాడకుండా ఉండటం, ఇంట్లో ఎవరైనా చరవాణి ద్వారా మాట్లాడుతున్నప్పుడు, దృశ్యశ్రవణ యంత్రంలో పెద్ద సౌండ్ పెట్టి పాటలను వినడాన్ని వదిలేయడం, పరీక్ష సమయాలలో శ్రద్ధాభక్తులను ఇబ్బందిపెట్టే పనులను చేయకుండా ఉండటమనే జీవితపాఠాలను వారికి అవగతం చేయాలి. ఈ విషయాలను అర్థం చేసుకోవడం, పట్టువిడుపులతో ప్రవర్తించడం, ఎంత గొప్ప పొదుపు అనే విషయాన్ని తల్లిదండ్రులు అవగతం చేసినప్పుడు, వారి జీవితాలలో ఆ యా విషయాలను క్రమం తప్పకుండా పాటించడం జరుగుతుంటుంది.

- పెరిగేకొలదీ పిల్లలలో శ్రద్ధాభక్తులు, సహనం పెరుగుతుండాలి. ఆ వయస్సుకే తగిన కోపావేశాలను తగ్గించుకోవడం, తను తప్పు చేసినప్పుడు ఎటువంటి సంకోచం లేకుండా ఒప్పుకోవడం, ఎదుటివారి తప్పులను మన్నించడం, అవసరమైనచోట తను క్షమించమని అడగడం వంటివన్నీ ఏ స్థాయికి అలవాటు చేసుకుంటుంటారో, ఆ స్థాయికి వారు ప్రవర్తనలో ఐశ్వర్యవంతులుగా మారిపోతుంటారు.

ఎంతగా ఖర్చుపెట్టినప్పటికీ, ఏమాత్రం తగ్గకుండా ప్రోగవుతూ ఉండేది ఈవిధమైన పరిపూర్ణ సంపదే. ఈ పొదుపును పిల్లలకు అందించేందుకు తల్లిదండ్రుల కంటే ఉత్తములు వేరెవ్వరూ లేరు. దీనిని పెంచుకునేందుకు కుటుంబబ్యాంకు తప్ప వేరే ఏవిధమైన అత్యుత్తమ బ్యాంకు లేదన్నది నిజం!

# మన దగ్గర ఉండవలసిన పరిపూర్ణ సంపద!

ఒకరి దగ్గర ఉండవలసిన నిజమైన సంపదలు ఏమిటి? దీనిని గురించి ఇద్దరు స్నేహితులమధ్య వాగ్వివాదం జరిగింది. ఇద్దరూ ఒకే కళాశాలలో చదువుకున్నవారు. రామ్, తన తండ్రి వ్యాపారాన్ని కొనసాగిస్తూ, అందులో గొప్ప అభివృద్ధిని సాధించాడు. గణేష్, పలు విధాలైన పార్ట్‌టైం పనులను చేస్తూ, రచయితగా కొన్ని పుస్తకాలను వ్రాసి పేరుప్రఖ్యాతులను పొందేడు.

ఇద్దరూ తమ ఇంకొక స్నేహితుడైన సిద్ధార్థ్ ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు. సిద్ధార్థ్ కూడ గొప్ప సౌకర్యవంతుడు. విందుభోజనం చేస్తున్నప్పుడు రామ్, గణేష్‌వైపు చూస్తూ, ‘‘గణేష్, ఈ విందుకు సిద్ధార్థ్ ఖర్చు పెడుతోన్న ఖర్చుల స్థాయికి కూడ నువ్వు, నీ పుస్తకాల ద్వారా సంపాయించివుండవు కదా?’’అంటూ హేళనగా మాట్లాడాడు.

‘‘అవును, కానీ నువ్వు, లేక సిద్ధార్థ్ మీ జీవితాంతం సంపాయించ లేని ఒక సంపద నా దగ్గర ఉంది’’అని చెప్పాడు గణేష్.

‘‘ఈ ప్రపంచంలో అలాగ ఓ సంపద ఉన్నదా? ఏమిటి అది?’’ అని రామ్ ప్రశ్నించగా, గణేష్ జవాబు చెప్పాడు. ‘‘నా దగ్గర ఉన్నది, నాకు చాలు అనేది ఎటువంటి పరిస్థితులలో కూడ లభించే మానసిక తృప్తి! అదే నా నిజమైన సంపద.’’

అది రామ్‌కు నూతన దృక్కోణాన్ని అందించింది. ‘మన దగ్గర తగినంత లేదే’అనే ఆందోళన, అభద్రత భావన ఎప్పుడూ తనను సంతోషంగా జీవించనీయడం లేదనే విషయాన్ని అవగతం చేసుకున్నాడు. డబ్బుకు సంబంధించిన వేదన మన మనస్సును పీడిస్తున్నట్లయితే, మనం ఎటువంటి పురోగతిని సాధించేందుకు కుదరదు. డబ్బుకు సంబంధించి ఆశావహదృక్పథంతో ఉండేందుకు కొన్ని మార్గాలు :

- గతములో చేసిన తప్పులను తలుచుకుంటూ వేదనలో మునిగిపోవద్దు. ఏమాత్రం అవసరం లేకపోయినా, డాబుసరి కోసం ఒక వస్తువును కొనుక్కునివుండవచ్చు. నిజమైన ధరకంటే అధికమైన ధరను చెల్లించి, ఒక ఇంటిని కొనుక్కునివుండవచ్చు. గడువు తేదీలోపు వాయిదాను చెల్లించకపోవడం వలన అపరాధ రుసుము చెల్లించివుండవచ్చు. ఈవిధమైన తప్పులను పలువురు చేస్తుంటారు. ఎందుకంటే, నిధి నిర్వహణ అనేది ఒక కఠినమైన పాఠం. అందరూ దానిని పద్ధతి ప్రకారం నేర్చుకుని పెరగడం లేదు. కాబట్టి మీ తప్పులను మరచిపోండి. అదేవిధమైన తప్పును మరలా చేయకుండా జాగ్రత్త వహించండి.



● అప్పులను మరువరాదు. ఒకతను 50 లక్షల రూపాయల అప్పు చేసి ఇంటిని కొనుక్కునివుంటాడు. ఆ ఇంట్లో గృహప్రవేశం చేయగానే, సొంతిట్లో ఉంటున్నట్లుగా అతనికి గర్వాతిశయంగా అనిపిస్తుంటుంది. సదరు అప్పును పూర్తిగా చెల్లించినప్పుడే అది ఒక 'సొంతిల్లు'గా మారే విషయాన్ని ఏమాత్రం మరువరాదు. సదరు ఆలోచనే అప్పు తీర్చేవిధంగా ప్రోత్సహిస్తుంటుంది. మధ్యలో ఏదైనా ఆదాయం లభించినప్పుడు, ఇంటి అప్పును తీర్చేందుకు దానిని పూర్తిగా చెల్లించాలని అనిపిస్తుంటుంది.

● డబ్బులను గురించిన మీ యొక్క ఆలోచనలను అవగతం చేసుకోండి. మీరు ఎటువంటి ఖర్చులను చేస్తున్నారనే విషయాన్ని పరిశీలించండి. భోజనశాలలో స్నేహితులతో కలసి భోజనం చేసి, అందుకు 50 వేల రూపాయలను ఎటువంటి గొడవలు లేకుండా చెల్లిస్తుండే ఒకతను, తన రంగానికి చెందిన ఒక ఆన్‌లైన్ కోర్సులో చేరేందుకు 2 వేల రూపాయలను చెల్లించేందుకు వెనుకాడుతున్నప్పుడు, అతని ఆలోచనావిధానం తప్పు అని అర్థం. ఉపయుక్తమైన ఖర్చులను ఎటువంటి సందిగ్ధత లేకుండా చేయండి. మిగతా ఖర్చులను అదుపులో పెట్టండి.

● 'అతను ఈ మోడల్ కారును కొన్నాడు', 'ఇతను జాలీగా విదేశీ పర్యటనకు వెళ్ళాడు'అంటూ ఎదుటివారితో పోల్చుకోవడం మొదలుపెట్టినట్లయితే, మీ మానసిక ప్రశాంతత మాయమైపోతుంటుంది. ఈ పోలికలకు ముగింపు అంటూ ఉండదు. ఒక్కొక్కరి యొక్క ఆర్థిక పరిస్థితులు వేర్వేరు విధము. డబ్బులకు సంబంధించి తమ యొక్క పరిస్థితులననుసరించి మిగతావాళ్ళు తీసుకునే నిర్ణయాలు సరైనవిగా ఉండవచ్చు; తప్పుగా కూడ ఉండవచ్చు. వాళ్ళను చూస్తూ వాతలు పెట్టుకోవద్దు. మీ యొక్క ఆర్థికస్థితిని అనుసరించి తగిన నిర్ణయాలను తీసుకోండి.



● 'కారు కోసం ఇంత ఖర్చు', 'ఇంటికి రంగులు వేయించడానికి అధికమైన ఖర్చు', 'ఈ నెల బడ్జెట్ అదిరిపోతోంది'అంటూ నిరాశావహమైన విషయాలను మనస్సులో పెట్టుకుని కలత చెందవద్దు. అది మిమ్మల్ని భయాందోళనలలో ముంచేస్తుంటుంది. తప్పకుండా ఖర్చు పెట్టవలసిన ఒక విషయం ఉన్నదా? ఆ సమయంలో దానినొక సమస్యగా చూడవద్దు. మీకు అవసరం పరిష్కారం మాత్రమే! డబ్బులను ఏవిధంగా ప్రోగు చేయాలో ఆలోచించండి.

● బడ్జెట్‌ను వేయడమంటే పలువురు ఆందోళన చెందుతూ ఉంటారు. ఇంటి బడ్జెట్‌ను కుటుంబసభ్యులందరినీ పిలిచి వేయండి. ఏ యే ఖర్చులను తగ్గించవచ్చు; ఏది సరైన ఖర్చు అనే విషయాలను గురించి అందరూ కలసి చర్చించిన పిదప, తగిన నిర్ణయాన్ని తీసుకోవాలి. తత్ఫలితంగా మీరు ఖర్చులను సులభంగా తగ్గించి, సంతోషాన్ని అందించేవిధంగా బడ్జెట్‌ను వేయవచ్చు. అందులో పొదుపుకు ప్రాధాన్యత ఉంటుంది.

● డబ్బులకు సంబంధించినంతవరకు మన ముందు అనేకమైన అవకాశాలు ఉంటుంటాయి. ఒక నెలలో అదనపు ఆదాయం లభిస్తోందా? ఆ డబ్బులను ఆడంబరముగా ఖర్చు చేయవచ్చు. బ్యాంకు ఖాతాలో పొదుపు చేయవచ్చు. స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడిగా పెట్టవచ్చు. లేకపోతే మీ యొక్క అర్హతను మెరుగుపరుచుకునేందుకు ఖర్చు చేయవచ్చు. దేనిని మనం ఎంపిక చేసుకుంటున్నామనేది ముఖ్యాతిముఖ్యం. సదరు అదనపు ఆదాయం మీకు ఏదోవిధంగా మంచి ఫలితాలను అందించే విధముగా ఉండాలి. ఎప్పుడూ సరైన నిర్ణయాలను తీసుకునే మానసిక స్థితిని కలిగివుండండి.

● తృప్తికరమైన మానసికస్థితి అనేది 'ఉన్నది చాలు'అంటూ అదనంగా సంపాయించడాన్ని నిలిపివేస్తుండే మానసిక స్థితి కాదు. అటువంటి మానసిక స్థితి మీరు అభివృద్ధి చెందకుండా అడ్డుకుంటుంటుంది. 'ఈ క్షణంలో మన దగ్గర పరిపూర్ణ సంపద ఉన్నది'అనే భావనతో, ఆ తరువాతి లక్ష్యాన్ని వెదుక్కుంటూ వెళ్ళాలి. అటువంటి భావన ఉన్నట్లయితే, మానసిక ఆందోళన, సందిగ్ధత లేకుండా పనులను చేసేందుకు కుదురుతుంది.

● మీరు అనుకున్న స్థాయికి మీ దగ్గర డబ్బులు లేకపోవచ్చు. కానీ, ఈ క్షణంలో మీ దగ్గర ఉన్నవాటన్నింటికీ కృతజ్ఞత భావనతో ఉండండి. మీ కృషి వలననే ఈ ఉన్నతమైన జీవన శైలి లభించింది. ఈ స్థితిని చేరుకునేందుకు పలువురు సాయపడివుంటారు. ఆ మనుషులకు, మీ దగ్గరున్న డబ్బులకు కృతజ్ఞతలను తెలియజేయండి. ●




# నిండుసంపద నిరంతరంగా ఉండేందుకు...

ఆరోగ్యవంతమైన ఆహారాన్ని స్వీకరిస్తూ, సరైన జీవనశైలిని పాటిస్తూ, ఆరోగ్యం చక్కగా ఉండేవిధంగా పలువురు శ్రద్ధా భక్తులతో ఉంటుంటారు. తక్కువగా ఖర్చు చేయడం, పొదుపు, పెట్టుబడులు, జీవితభీమా పథకాలు అంటూ డబ్బులకు సంబంధించి ఒక్కొక్కరూ ఏమేమి చేయాలనే సూచనలు మీకోసం...

- మీ డబ్బులకు సంబంధించిన నిర్వహణ చేసేందుకు విడిగా కాస్తంత సమయాన్ని ఖర్చు చేయండి. ఆదాయం ఎంత, ఖర్చులు ఎంత అనే విషయాన్ని పరిశీలించండి. అప్పులు చేయకుండా కుటుంబాన్ని నిర్వహించేందుకు ప్రయత్నాన్ని ప్రారంభించండి.
- మీ సంపాదనకంటే అధికంగా ఖర్చు చేయవద్దు. ఒక్కొక్క నెల అప్పును తీసుకుని ఖర్చు చేస్తున్నట్లయితే, మీరు తప్పు చేస్తున్నట్లుగా అర్థం. అటువంటి తప్పులు చేయరాదు.
- బడ్జెట్ వేసి జీవించండి. మీ సంపాదనను, ఖర్చులను వ్రాసి పరిశీలించండి. దేనికోసం ఎంత ఖర్చు పెడుతున్నామనే విషయం అవగతమవుతుంటుంది. అత్యంతావశ్యకమైన ఖర్చులను తగ్గించుకోవద్దు. ధరలను అనుసరించి ఒక్కొక్కనెల ఖర్చులు పెరుగుతుండవచ్చు; తగ్గవచ్చు. అనవసరమైన ఖర్చులను తగ్గించుకునేందుకు తగిన మార్గాన్ని అన్వేషించండి.
- అవసరమైన ఖర్చులకోసం కావలసిన స్థాయిలో డబ్బులు లేకపోవడం వలన నానాఅవస్థలు పడుతున్నప్పుడు, ఆ యా ఖర్చులను తగ్గించుకోవాలని ఆలోచించవద్దు. మీ ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను గురించి ఆలోచించండి. తప్పకుండా మీరు అనుకున్నది సాధించగలరు.
- ఏదో ఒక సందర్భంలో ఎక్కువ ఖర్చులను చేయడానికి ముందు, 'ఈ డబ్బులను ఖర్చుపెడదామా? లేక పొదుపు చేద్దామా?' అంటూ మిమ్మల్ని మీరే ప్రశ్నించుకుని, ఏమాత్రం సందిగ్ధత లేకుండా స్పష్టమైన జవాబును వెదకండి.
- మీ దగ్గర డబ్బులు తక్కువగా ఉన్నప్పుడు, ఆడంబరం కోసం డబ్బులను ఖర్చు చేయవద్దు. తప్పనిసరియైన అవసరాలకు మాత్రమే డబ్బులను ఖర్చు చేయండి.
- ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకుని డబ్బును పొదుపు చేయండి. 'ఇల్లు కొనుక్కునేందుకు ఇంకా 10 సంవత్సరాలు పొదుపు చేయాలి' అంటూ తీర్మానించుకున్నప్పుడే 'ఎంత పొదుపు చేయాలి?' 'ఎక్కడ ఇల్లు కొందాము?'అనే విషయాలకు సంబంధించి స్పష్టత ఏర్పడుతుంటుంది.
- ఒకరు, ఉద్యోగంలో చేరిన మొదటి నెలనుంచే పొదుపు చేయడాన్ని ప్రారంభించాలి. వ్యాపారం, పరిశ్రమ అంటూ చేస్తుండేవారు 30 యేళ్ళలోపు పొదుపు చేయడాన్ని మొదలుపెట్టాలి. ఆలస్యం చేస్తే, మీ విశ్రాంత జీవితం సంతోషంగా ఉండదు.
- ఎంత పొదుపు చేయాలనేది ఒక్కొక్కరి పరిస్థితులకు సంబంధించినది. 22 యేళ్ళ వయస్సులో ఒకరు మంచి ఉద్యోగంలో విధులను నిర్వహిస్తున్నప్పుడు, అతనికి ఎటువంటి అప్పులు లేనట్లయితే, తన యొక్క జీతంలో 50 శాతాన్ని పొదుపు చేయవచ్చు. వివాహం తర్వాత ఆ పొదుపు మొత్తం తగ్గుతుంటుంది. కుటుంబ బాధ్యతలన్నింటినీ చక్కగా ముగించిన పిదప పొదుపు చేసే మొత్తం పెరిగే అవకాశం ఉంటుంది.
- కొత్తగా ఒక వాహనాన్ని కొనుక్కున్నప్పుడు, ఒక విహారయాత్రకు వెళ్ళినప్పుడు, పలువురు సంతోషానందాలలో మునిగిపోతుంటారు. అయితే ఒక లక్షరూపాయలను పెట్టుబడిగా పెట్టినప్పుడు, దానికంటే అమితమైన సంతోషానందాలను పొందుతుంటారు. ఈ మానసికస్థితి మిమ్మల్ని నిండుసంపద కలిగిన వ్యక్తులుగా మార్చేస్తుంటుంది.
- మీరు పెట్టిన ఒక పెట్టుబడి మంచి ఫలితాన్ని అందించేందుకు కొంతకాలం పట్టవచ్చు. అప్పటివరకు ఓర్పు వహించాలి. ●

# నిజమైన సంపదలు ఏమిటి?

పెట్టెనిండుగా డబ్బులు, బీరువానిండుగా నగలు. ఇల్లు, పొలాలు అంటూ వాటినే కొందరు సంపదలుగా భావిస్తుంటారు. వీటిని దాటుకుని ఒక్కొక్కరి దగ్గర ఉండాల్సిన నిజమైన సంపదలు ఇవి :

- ఆశావహమైన మానసికస్థితే అన్నివిధాలైన సంపదలకు ప్రధానం. ఒకరికి అటువంటి మానసికస్థితి ఉన్నట్లయితే, అన్నివిధాలైన సంపదలు వాటంతటకు అవే అతడిని చేరుకుంటుంటాయి. సమస్యలు, తప్పులు, పగతీర్చుకోవడం, సందిగ్ధతలు, ఈర్ష్యాద్వేషాలు, లోపాలు అంటూ అన్నివిధాలైన నిరాశావహ భావనలను విసిరేసి, సంపద, అభివృద్ధి, ప్రేమాభిమానాలు, ఆసక్తి, సంతోషానందాలు వంటి ఆశావహభావనలతో మనస్సును నింపేయండి.
- 'ఆరోగ్యమే మహాభాగ్యం' అని చెబుతుంటారు. శారీరక ఆరోగ్యమే పరిపూర్ణమైన జీవితానికి పునాది. శారీరక, మానసిక ఆరోగ్యాలు చక్కగా ఉన్నట్లయితే, నిరంతర కృషి చేసేందుకు వెనక్కి తగ్గడమనేది జరుగదు. కాబట్టి అందుకు తగినవిధముగా ఆహారము మరియు శారీరక వ్యాయామంపట్ల శ్రద్ధ వహించండి.
- ఆత్మీయమైన కుటుంబం, ఆప్యాయతానురాగాలను అందిస్తుండే బంధుమిత్రులు ఎంతో విలువైన సంపదలు. ఆదరణ చూపేందుకు, ప్రక్కబలంగా ఉండేందుకు, పురోగతికి సాయపడేందుకు ప్రియమైన మనుషులు ఉన్నప్పుడు, ఒకరు పరిపూర్ణ సంపదను పొందేందుకు కుదురుతుంటుంది.



- మనుషులను అర్థము చేసుకోగలిగిన పరిపక్వత కూడ ఒక ముఖ్యమైన బొక్కెసం. ఇతరుల ఎదురుచూపులు, కోరికలు, కోపావేశాలు, ఏమరుపాటులు అన్నింటినీ అవగతం చేసుకోవాలి. ఒకరు వ్యక్తీకరిస్తుండే భావోద్వేగాలను, సదరు వ్యక్తికీ మనకు మధ్యనున్న సాన్నిహిత్యంతో అవగతం చేసుకోవాలి. ఆలోచించకుండా కోపావేశాలను వ్యక్తీకరించకూడదు. అటువంటి కోపావేశాల వలన కొన్ని కొన్ని మంచి బంధాలను కోల్పోతుంటాము.
- భయాందోళనలులేని జీవితమనేది ఎంతో విలువైన సంపద. 'ఈ ప్రయత్నంలో మనం ఓడిపోతామా?', 'దీనిని గురించి ఇతరులు ఏమనుకుంటారు?', 'ఇతడిని సాయం చేయమని అడిగితే, చేస్తాడా?' అనే విధముగా ఎటువంటి సందిగ్ధతలు లేకుండా స్వతంత్రంగా జీవించాలి. ఎటువంటి ఆందోళనలు లేకుండా, ఆ యా సమస్యలను గురించిన పరిష్కారాలను గురించి స్పష్టమైన మానసిక స్థితితో ఆలోచించాలి.
- ఏ రంగంలో ఉన్నప్పటికీ, అందులో ప్రతిభాపాటవాలను అభివృద్ధిపరుచుకుని, ఆసక్తితో అభివృద్ధిమార్గాలనుగుర్తించి, విజయ శిఖరాలను చేరుకోవడమనేది కూడ ఒక గొప్ప సంపద.
- మీ లక్ష్యానికి సంబంధించిన కలలు ఏవైనప్పటికీ, వాటిని చక్కగా సాకారం చేసుకునేందుకు మీరు నిరంతర కృషిని చేయాలి. అందుకు తగిన అవకాశాలు లభించాలి, మీరు ఎదురుచూస్తోన్న సాయాలు లభించాలి. ఇవన్నీ సరిగ్గా ఏర్పడినప్పుడు, మీరు నిండు సంపదతో జీవిస్తున్నారని అర్థం.
- బాగా నచ్చిన, ఇష్టపడుతూ చేయదగిన ఒక పనో, పరిశ్రమో లేక వ్యాపారమో ఒకరికి ఏర్పడినప్పుడు, దానికంటే అత్యుత్తమమైన సంపద వేరొకటి ఉండదు.
- ఉద్యోగం, వ్యాపారం, పరిశ్రమ అంటూ ఏదైనప్పటికీ, దానిని క్రమశిక్షణతో, చక్కగా నూరుశాతం పరిపూర్ణతతో చేసేందుకు కుదిరినప్పుడు, మీరు మానసికతృప్తితో జీవిస్తోన్న ధనవంతులు.
- 'ఇతనొక దారుణమైన వ్యక్తి', 'ఈ పనిని చేసేందుకు మనవల్ల కుదరదు', 'ఈ విషయం మనం అనుకున్నట్లుగా జరుగదు', 'ఇతని స్థాయికి మన దగ్గర ప్రతిభాపాటవాలు లేవు' అంటూ భావించకుండా, దేనినైనా మనఃపూర్వకముగా స్వీకరించాలి. అటువంటి మానసిక స్థితిని కలిగిన వ్యక్తులు, నిండు సంపదతో కూడిన ఐశ్వర్యవంతులు. వారికి ప్రతి విషయంలో విజయం తథ్యం! ●

# పొదుపు... పెట్టుబడి... ఏది మంచిది?



పలువురి మనస్సులలో డబ్బుకు సంబంధించి తలెత్తుతుండే ప్రాథమిక ప్రశ్న ఇదే... 'నేను డబ్బులను పొదుపు చేయాలా, లేకపోతే పెట్టుబడిని పెట్టాలా? పొదుపు, పెట్టుబడి ఒకేవిధమైనవా...లేక వేర్వేరునా?' 'పొదుపు' అనేది, 'పెట్టుబడి'అనేది చూసేందుకు ఒకేవిధముగా అనిపించినప్పటికీ, వేర్వేరు. రెండింటినీ ఒక్కొక్కరూ చేయాలి.

భవిష్యత్తులో ఎదురయ్యే ఒక ఖర్చు కోసం నెలనెల కొంచెం డబ్బులను విడిగా పెట్టుకోవడం పొదుపు. యాత్రకు వెళ్ళడం, నగలను కొనడం, వాహనాన్ని కొనుక్కోవడం , పిల్లల చదువులు, పెండ్లి అంటూ పలు కారణాల కోసం ఈవిధంగా పలువురు పొదుపు చేస్తుంటారు. పొదుపును బ్యాంకు ఖాతాలోనో, తపాలా పొదుపు పథకంలోనో పెడుతుంటారు. ఇది ఒక ప్రత్యేకస్థాయికి పెరుగుతూనేవుంటుంది. మధ్యలో చేయిపెట్టకుండా పలు సంవత్సరాలపాటు పొదుపు చేసినప్పుడే పెద్ద మొత్తం చేతికి అందుతుంటుంది. లాభం తక్కువే అయినప్పటికీ, ఎప్పటికీ డబ్బు మాయమైపోయే ప్రమాదం లేదు.

పెట్టుబడి అనేది పూర్తిగా వేరువిధమైనది. 'మనం మాత్రమే సంపాయిస్తే చాలదు, మన డబ్బులు కూడ సంపాయించాలి'అనేదే దాని యొక్క ప్రాథమిక లక్ష్యం. నగర శివారు ప్రాంతములో ఇళ్ళస్థలాన్ని కొనడం, స్టాక్ మార్కెట్‌లో సంస్థ వాటాలను కొనడం, మ్యూచ్యువల్ ఫండ్ పథకాలలో చేరడం వంటివి పెట్టుబడులు. వీటి ద్వారా అధికలాభం లభించవచ్చు; అయితే రిస్క్ కూడ అధికమే. చక్కటి అవగాహన కలిగినవారు తమకు తెలిసిన విషయాలకు సంబంధించి మాత్రమే పెట్టుబడి పెట్టవచ్చు.

మన డబ్బులు పెరగాలని ఆలోచించినట్లయితే, పెట్టుబడివైపుకే వెళ్ళాలి. పిల్లలు పెరిగే కొలదీ డబ్బు అవసరం పెరుగుతూనే వుంటుంది. వారి యొక్క ఉన్నత చదువులకోసం ఖర్చులు, వివాహఖర్చులు, ఇల్లు, వాహనాన్ని కొనడం అంటూ అన్నింటికోసం అప్పును ఎదురుచూస్తూ ఉండేందుకు కుదరదు. పొదుపు మనం ఎదురుచూసేంత స్థాయికి పెరుగదు. డబ్బులను పెంచేందుకు తగిన మార్గం, పెట్టుబడే.

పెట్టుబడి ద్వారానే మన డబ్బులు నాలుగింతలుగా, ఎనిమిదింతలుగా పెరుగుతుంది. భద్రతతో కూడిన పెట్టుబడి, రిస్క్ అధికంగానున్న పెట్టుబడి అంటూ రెండువిధాలైన పెట్టుబడులు ఉన్నాయి. ప్రభుత్వ రంగ సంస్థల యొక్క ఋణపత్రాలు, నగరము సరిహద్దులలోనున్న ఇళ్ళస్థలం వంటివి భద్రతతో కూడిన పెట్టుబడులు. పొదుపు పథకాల కంటే ఋణపత్రాల ద్వారా వడ్డీ అధికంగా లభిస్తుంటుంది. నగర సరిహద్దు ప్రాంతంలో ఇళ్ళస్థలం కొనినట్లయితే, దాని యొక్క విలువ వేగంగా పెరుగుతుంటుంది. మనము అనుకున్నప్పుడు దానిని విక్రయించేందుకు కూడ సాధ్యమవుతుంటుంది.

తన కూతురుకు 26 యేళ్ళ వయస్సులో పెళ్ళి చేయాలని ఒకతను భావించాడు. కూతురు 14 యేళ్ళ వయస్సులో ఉన్నప్పుడు, ఈవిధముగా ఏదో ఒక ఇళ్ళస్థలాన్ని కొనిపెట్టినట్లయితే, అదొక అత్యుత్తమ పెట్టుబడి. ఫిక్సడ్ డిపాజిట్‌లో డబ్బులు అధికపక్షం నాలుగింతలు పెరుగుతుంటుంది. ఇంటిస్థలం, అదివున్న ప్రదేశాన్ని అనుసరించి పదింతలు, ఇరవైవంతులకు పైగా ధర పెరిగే అవకాశం ఉంటుంది. ఇదే సదరు తేడా.

ఒక పెట్టుబడి ద్వారా ఏ స్థాయికి అధికమైన ఫలితం లభిస్తుందో, ఆ స్థాయికి అధికమైన రిస్క్ ఉంటుంటుంది. ఉదాహరణకు స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడికి రిస్క్ అధికం. 100 రూపాయల పెట్టుబడి ఒక సంవత్సరంలో 500 రూపాయలకు పెరుగవచ్చు. 50 రూపాయలుగా తగ్గిపోవచ్చు. ఈ విషయాన్ని అవగతం చేసుకోవాలి.

ఏ స్థాయికి మీరు రిస్క్ తీసుకోవచ్చు? మీ వయస్సుకు తగిన విధంగా అంతశాతం పెట్టుబడులను భద్రతతో కూడినచోట డిపాజిట్ చేయాలి; మిగతా పెట్టుబడులతో మీరు రిస్క్ తీసుకోవచ్చు. మీ యొక్క వయస్సు 30, మీ యొక్క పెట్టుబడి ఒక లక్షరూపాయలను అయినట్లయితే, అందులో 30 వేల రూపాయలను భద్రంగా పెట్టుబడిగా పెట్టాలి. మిగతా 70 వేల రూపాయలతో మీరు రిస్క్ తీసుకోవచ్చు. వయస్సు పెరిగేకొలదీ, రిస్క్ తీసుకోవడాన్ని తగ్గించుకోవాలి.

సాధారణంగా ఒక్కొక్కరూ తమ ఆదాయంలో 20 శాతం డబ్బులను భవిష్యత్ అవసరాలకోసం పొదుపు చేయడం, లేక పెట్టుబడిగా పెట్టడం చేయాలి. యువప్రాయంలో ఈవిధమైన పొదుపు అధికంగా ఉంటుండాలి. అప్పుడు పిల్లల చదువు మరియు ఆసుపత్రి ఖర్చులు తక్కువగా ఉంటుంటాయి కాబట్టి, యాభైశాతం వరకు పొదుపు చేయడానికి, పెట్టుబడులను పెట్టేందుకు కుదురుతుంటుంది. యువప్రాయములో పొదుపు చేసినట్లయితే, వృద్ధాప్యంలో ప్రశాంతంగా ఉండేందుకు కుదురుతుంటుంది. ఇందుకు సంబంధించి ఆర్థిక నిపుణుల సలహాలను స్వీకరించాలి. ఈవిధంగా పెట్టుబడులను పెట్టడం వలన విశ్రాంత జీవితంలో పిల్లలకు ఏమంత భారంగా ఉండటమనేది జరుగదు. కాబట్టి ఈ విషయాన్ని శ్రద్ధాభక్తులతో పట్టించుకోవాలి.

పెట్టుబడులను పెట్టేందుకు అత్యున్నతమైన కాలం, మీ యొక్క 50 యేళ్ళ నుంచి 60 యేళ్ళలోపు కాలమే! అప్పుడే మీరు ఉద్యోగములో స్థిరపడి, అధికమైన జీతాన్ని పొందుతుంటారు. పదవీ విరమణ పొందినప్పుడు, ఎక్కువ డబ్బులు చేతికి అందుతుంటాయి. అయితే, ఈ వయస్సులో పెద్దగా రిస్క్‌లేని, భద్రతతో కూడిన పెట్టుబడులనే మీరు ఎంపిక చేయవలసివుంటుంది.

60 యేళ్ళ తరువాత మీరు పెద్దగా కృషి చేయలేరు; తత్ఫలితంగా ఆదాయం కూడ ఉండదు. కానీ, కుటుంబఖర్చులు ఏమాత్రం తగ్గవు. అందుకు ఏ ఒక్కరినీ అభ్యర్థించకుండా ఉండాలంటే, మీరు పొదుపు చేయడాన్ని, పెట్టుబడులను పెట్టడాన్ని మీ యొక్క యువప్రాయంలోనే చేయడాన్ని మొదలుపెట్టాలి. ●


**తేటతెలుపు చందా...**

# మహిళా దినోత్సవం ప్రత్యేక తగ్గింపు!



**మార్చి 8 వ తేదీన వేడుక చేసుకుంటుండే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తేటతెలుపు మాసపత్రిక చందా మొత్తంలో ఈ సంవత్సరానికి చందా చెల్లించే మహిళలకు ప్రత్యేక తగ్గింపు అందించబడుతోంది.**

**ఒక సంవత్సర చందా : రూ. ~~280~~/–**
**మహిళలకు తగ్గింపు చందా : రూ. 150/–**

**రెండు సంవత్సరాలకు చందా : రూ. ~~380~~/–**
**మహిళలకు తగ్గింపు చందా : రూ. 300/–**

ఈ తగ్గింపును పూర్తిగా ఉపయోగించుకుని, మహిళలు తమను, తమ కుటుంబాన్ని, బంధుమిత్రులను చక్కగా చూసుకుంటూ ఆయురారోగ్యాలతో విలసిల్లాలని కోరుకుంటున్నాము. (చందా చెల్లించే విధానాన్ని గురించి 23 – వ పేజీలో చూడగలరు)

# ఆర్థిక స్వతంత్రం కావాలి!

ఒకరు ఆలోచించే విధంగా, అతని యొక్క ఆర్థిక లక్ష్యాలను సాధించేందుకు ఆర్థిక స్వతంత్రం కావాలి. పునాది వేసినప్పుడే ఇల్లును నిర్మించేందుకు కుదురుతుంటుంది. అదేవిధంగా ఆర్థిక స్వతంత్రం ఉన్నప్పుడే నిండు సంపదను ప్రోగుచేసేందుకు కుదురుతుంటుంది.

ఆర్థిక స్వతంత్రం అంటే ఏమిటి? అకస్మాత్తుగా వైద్యఖర్చులు ఎదురవుతున్నాయి. అందుకోసం ఎవరి దగ్గర అప్పును తీసుకోవలసిన పరిస్థితులు ఎదురుపడకూడదు. అత్యంతావశ్యకమైన వస్తువులను కొనుక్కునేందుకు, తీసుకున్న అప్పుకు వాయిదాలు చెల్లించేందుకు, తగిన ఒక పథకంలో పెట్టుబడి పెట్టేందుకు... ఈవిధంగా ఏ ఒక్క ఖర్చును ఇబ్బందికరంగా భావించనివిధంగా ఆర్థిక పరిస్థితులు ఉండాలి. అదే ఆర్థిక స్వతంత్రం. ఈ స్వతంత్రాన్ని పొందేందుకు తగిన కృషిని  చేయాలి.

దీనిని సాధించిన పిదప మీరు ఎటువంటి ఆర్థిక లక్ష్యాన్ని పెట్టుకున్నప్పటికీ, దానిని సాధించేందుకు కుదురుతుంది.



# కొలత తెలుసా?



ఒక ధనవంతునికి ఇద్దరు కుమారులు. ఇద్దరూ విభిన్న ధృవాలు. పెద్దోడికి ఎక్కువమంది స్నేహితులు. చిన్నోడికి స్నేహితులే లేరు. పెద్దోడు డబ్బులను నీళ్ళలాగ ఖర్చు పెడుతుంటాడు. చిన్నోడు గొప్ప పిసినారి. ''అధికంగా ఖర్చు పెట్టవద్దు. ఖర్చులే చేయకుండా ఉండిపోవద్దు. ఒక కొలత ప్రకారం ఖర్చులు చేయండి''అంటూ కొడుకులిద్దరినీ తిడుతూనేవుంటాడు ఆ తండ్రి. అయితే, ఆ ఇద్దరూ, తండ్రి మాటలను ఏమాత్రం పట్టించుకోరు.

ఆ ఊరుకు ఒక సాధువు వచ్చాడు. సదరు సాధువును దర్శించుకున్న ధనవంతుడు, తన కుమారుల సమస్యలను గురించి చెప్పాడు. వెంటనే ఆ సాధువు అతని ఇద్దరు కుమారులను పిలుచుకుని రమ్మని చెప్పాడు. వారిని బాగా పరీక్షించిన సాధువు, తన రెండు అరచేతులను చాపి, ''నా అరచేతులను మడత పెట్టుకోలేక ఇలాగే ఉన్నట్లయితే, మీరు ఏమని చెబుతారు?''అని అడిగాడు. ''మీకు అనారోగ్య సమస్య ఉన్నదని అనుకుంటాం''అంటూ ఇద్దరూ చెప్పారు. వెంటనే ఆ సాధువు తన అరచేతులను మడత పెట్టుకుని, ''నా అరచేతులను తెరువలేక ఇలాగే ఉన్నట్లయితే ఏమని చెబుతారు?''అని అడిగాడు. ''అప్పుడు కూడ మీకు అనారోగ్య సమస్య అని భావిస్తాం''అని చెప్పారు ఆ సోదరులు.

''డబ్బులు నిండుగా ఉన్నప్పటికీ, ఆవశ్యకమైన అవసరాలకు కూడ ఖర్చు చేయకుండా ఉన్నట్లయితే, ఎంత డబ్బులను కలిగివున్నప్పటికీ మీరు నిరుపేదలే. అదేవిధంగా, ఎప్పుడూ అనవసరంగా ఖర్చు చేస్తూవున్నట్లయితే, మీరు త్వరితగతిన పేదవానిగా మారిపోతుంటారు. కొన్ని సమయాలలో అరచేతులను మడిచిపెట్టుకోవాలి. కొన్ని సమయాలలో అరచేతులను తెరిచిపెట్టుకోవాలి'' అంటూ వివరించాడు ఆ సాధువు. ఆ సోదరులకు విషయం అర్థం కావడంతో, సాధువుకు నమస్కరించి సెలవు తీసుకున్నారు.



## ఇచ్చినప్పుడు పెరుగుతుంది!

ఒక ధనవంతునికి వ్యాపారంలో లాభనష్టాలు మారిమారి వస్తూనే వున్నాయి. తను సంపాయిస్తోన్న డబ్బులు, 'తన దగ్గర ఉంటాయా? ఉండవా?' అనే భయం అతడిని పట్టిపీడించసాగింది. వెంటనే అతను ఒక ప్రసిద్ధి చెందిన గురువును దర్శించుకున్నాడు. అతని సమస్యను వినిన గురువు, ''మీ ఊరులో నాకోసం రెండు బావులను త్రవ్వించు. నీ సమస్యకు తగిన పరిష్కారాన్ని చెబుతాను''అని చెప్పాడు.

ఆ ధనవంతుడు ఆవిధంగానే చేశాడు. బావులను చక్కగా త్రవ్విన తదనంతరం ఆ ఊరుకు చేరుకున్న గురువు, ''ఈ రెండు బావులలో ఒకటి నాకు కావాలి. నా బావిపైన మూతపెట్టి తాళం వేయగలవు. ఇంకొక బావిని నీకు ఇస్తాను. అందులో ఊరుజనం వచ్చి నీళ్ళను తోడుకుని వెళ్ళేందుకు అనుమతించు. ఆరునెలల తరువాత మరలా వస్తాను''అని చెప్పిన గురువు వెళ్ళిపోయాడు.

తన సమస్యకు, ఆ గురువు చెప్పిన విషయానికీ ఏమిటి సంబంధం? అనుకుంటూ సందిగ్ధతకు లోనయ్యాడు సదరు ధనవంతుడు. అయినప్పటికీ, గురువు చెప్పిన విషయాన్ని పాటించాడు. నీటి కొరతతో అవస్థలు పడిన గ్రామస్థులు, ఆ బావిలోని నీళ్ళను తోడుకుని వెళ్ళారు. సదరు ధనవంతుడిని పొగడ్తలతో ముంచెత్తారు. జనం పొగడ్తలకు ఉత్సాహవంతుడైపోయిన ఆ ధనవంతుడు, తన వ్యాపారాన్ని మరింతగా అభివృద్ధి చేసుకున్నాడు. అతని సంపద ఎన్నో రెట్లు పెరిగింది.

ఆరు నెలల తరువాత ఆ ఊరుకు వచ్చిన గురువు, తన బావిపైనున్న మూతను తెరువమని చెప్పాడు. ఆ బావి మూతను తెరిపించిన ధనవంతునికి ఆశ్చర్యం! ఆ బావిలో ఒక్క చుక్క నీళ్ళు కూడ లేకుండా ఎండిపోయి కనిపించింది. ''ఈ బావిలోని నీళ్ళు లాగానే డబ్బులకు మూడు విధానాలు ఉన్నాయి. సన్మార్గంలో ఉపయోగించడం, తప్పుడు మార్గంలో ఉపయోగించడం, ఉపయోగించకుండా మూసిపెట్టడం. నీ బావిలోని నీరు ఊరిజనాలకే మంచి మార్గంలో ఉపయోగించబడినందువలన ఆ బావిలో నీళ్ళు ఉప్పొంగుతూనేవున్నాయి. డబ్బులను కూడ ఆవిధంగానే మంచి మార్గంలో ఉపయోగించు. డబ్బులు పెరుగుతూనేవుంటాయి''అంటూ వివరించాడు సదరు గురువు. ఆ ధనవంతునికి విషయం అవగతమయ్యింది.

## నిండుసంపద రహస్యం!

కృషి, చదువు, అదృష్టం అంటూ పలువిధాలైన కారణాలకంటే, ఒకరిని ఐశ్వర్యవంతులుగా మార్చివేసే ముఖ్యమైన విషయం, అతని యొక్క మానసిక స్థితే! 'మన వల్ల కుదురుతుంది' అనే మానసిక స్థితిని ఏ స్థాయికి కలిగివుంటున్నారో, అదేస్థాయికి సంపద చేరుతుంటుంది. అయితే, ఈ ప్రపంచంలో అత్యంత కష్టమైన విషయం, ఒకరి యొక్క మానసిక స్థితిని మార్చడమే! 'ఒక చేపను నీళ్ళల్లోనుంచి పట్టుకుని వచ్చి, నేలపై జీవించేవిధంగా అలవాటు చేయడం వంటి కష్టమైన విషయం అది!'అంటూ పెట్టుబడుల మేధావి వారెన్ బఫెట్ చెప్పడం జరిగింది. మీ యొక్క మానసిక స్థితిని ఆవిధంగా మార్చుకునేందుకు ఈ క్రింది విషయాలను పాటించండి :



ధనసంపాదనకు సంబంధించిన పుస్తకాలను చదవండి. ధనవంతుల విజయరహస్యాలను తెలుసుకోండి. మనుషులను, యంత్రాలను, డబ్బులను నిర్వహణ చేయడాన్ని అలవాటు చేసుకోండి. మీ యొక్క పని మరియు పరిశ్రమకు ఇతరుల సమయాన్ని, ప్రతిభాపాటవాలను ఏవిధంగా ఉపయోగించడమనే విషయాలను నేర్చుకోండి. అప్పులను తీసుకోవడాన్ని తగ్గించి, ఆస్తులను కొనండి. అనవసరమైన ఖర్చులను వదిలేయండి. ఆ ఖర్చులను మరలా చేయకుండా తగిన జాగ్రత్తలను పాటించండి. అవసరమైన సమయాలలో ధైర్యంగా రిస్క్ తీసుకోండి. భయాందోళనలను దూరంగా తరిమివేయండి. ఇతరులు ఒక 'సమస్య' అంటూ చూస్తోన్న విషయాలలో మీకు ఏవైనా అవకాశాలు ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించండి. మీరు ధనవంతునిగా ఎదిగినట్లుగా ఊహించుకుని చూడండి.

# డబ్బు నిర్వహణను అలవాటు చేసుకోండి!

ఇల్లు, కార్యాలయం, పరిశ్రమ, వ్యాపారం అంటూ అన్నింటినీ చక్కగా నిర్వహణ చేయడం తెలిసిన పలువురికి డబ్బులను నిర్వహణ చేయడమనేది తెలియడం లేదు. ఇతర విషయాలను నిర్వహించినట్లుగానే, డబ్బుల నిర్వహణ కూడ ముఖ్యాతిముఖ్యం. దానిని సరిగ్గా నిర్వహణ చేయడాన్ని తెలియనివారు, ఎదురుచూడని కొన్ని పరిస్థితులలో అవస్థలు పడుతుంటారు.

డబ్బు నిర్వహణను మీరు చక్కగా చేస్తున్నారనే విషయాన్ని గ్రహించడం ఎలాగ? ఇవన్నీ మీరు చేసినట్లయితే, మీరు అత్యుత్తమ డబ్బు నిర్వాహకులని అర్థం.

- ఒక్కొక్కనెల స్థిరమైన ఆదాయం లభించే విధంగా రూఢీ పరుచుకున్నాను. ఎంత సంపాయిస్తున్నాననే విషయాన్ని గ్రహించి, అందుకు తగినవిధంగా ఖర్చులను చేస్తూ జీవిస్తాను.
- ఒక్కొక్క రూపాయి ఎక్కడ నుంచి వస్తోంది? ఎక్కడకు వెళ్తోందనే విషయాన్ని శ్రద్ధగా గమనిస్తాను. 'మనం ఎంత ఖర్చు పెడుతున్నాము? ఎందుకోసం ఖర్చు పెడుతున్నాము?' అనే విషయాల పట్ల స్పష్టతను కలిగివుంటాను.
- చదువులకు ఫీజులు, అప్పుకు సంబంధించిన వాయిదాలు, విద్యుత్ రుసుముతో కూడిన నెలచివరి చెల్లింపులు, జీవితబీమా కిస్తీ వంటివాటికోసం ఎవరి దగ్గర అప్పులు తీసుకోకుండా తగిన సమయంలో చెల్లిస్తుంటాను.
- గృహోపకరణాలు, దుస్తులు, విద్యుత్ పరికరాలు, కిరాణాసరుకులు, పాదరక్షలు అంటూ కుటుంబంలో అందరికీ అత్యంతావశ్యకమైన వస్తువులను ఎటువంటి కష్టం లేకుండా కొంటుంటాను.
- ఏది అత్యంతావశ్యకం, ఏది ఆడంబరం అనే విషయమై స్పష్టతను కలిగివుంటాను. ఈ విషయాన్ని నేను అర్థం చేసుకున్నట్లుగానే, నా కుటుంబసభ్యులకు కూడ అవగతం చేస్తాను.
- అత్యంతావశ్యకమైన నెలసరి ఖర్చులకు ఆదాయవ్యయ పట్టిక లోపు ఖర్చు చేసినట్లుగానే, పొదుపు చేయడానికి, పెట్టుబడిని పెట్టేందుకు ప్రతినెల కొంతమొత్తాన్ని కేటాయించుతాను.
- నా జీవిత సహచరి విశ్రాంత జీవితపు అవసరాలకోసం ఒక ప్రత్యేకమైన పొదుపు పథకాన్ని ప్రారంభించి, ప్రతినెల కొంతమొత్తాన్ని పొదుపు చేయడాన్ని ప్రారంభిస్తాను.
- ఇల్లు కొనడం, వాహనాన్ని కొనడం, నగలను కొనడం అంటూ పెద్దఖర్చులకు ముందస్తుగానే స్పష్టముగా పథక రచన చేసి, డబ్బులను పొదుపు చేస్తాను.
- నేను తీసుకున్న అప్పుల మొత్తం ఎంత? అందుకోసం ఎంత వడ్డీని చెల్లిస్తున్నాననే విషయాన్ని గుర్తుంచుకుంటుంటాను. ఏ ఒక్క అప్పు ఇబ్బందులు పెట్టకుండా ఉండేవిధంగా చూసుకుంటాను.
- క్రెడిట్ కార్డులను జాగ్రత్తగా ఉపయోగిస్తుంటాను. అపరాధ రుసుము చెల్లించేవిధమైన పరిస్థితులలో చిక్కుకోవడం లేదు.
- ఇతరులకు అప్పులను ఇచ్చే విషయంలో జాగ్రత్తగా ఉంటుంటాను. 'తిరిగిరాదు' అని తెలిసినప్పుడు, ఆ విషయంలో తెలివిగా ప్రవర్తిస్తుంటాను. అటువంటి వ్యక్తులకు అప్పు ఇవ్వకుండా తప్పించుకుంటుంటాను.
- కుటుంబానికి సంబంధించిన ఆదాయవ్యయాలను గురించి అప్పుడప్పుడు జీవితసహచరితో మరియు కుటుంబసభ్యులతో చర్చిస్తుంటాను.
- పొదుపు పథకాలు మరియు పెట్టుబడులను గురించి తరచుగా చదువుతూ తెలుసుకుంటుంటాను. కుటుంబం యొక్క భవిష్యత్ అవసరాలను గురించిన అక్కరతో, భద్రతతో కూడిన పెట్టుబడులను పెడుతుంటాను.

ఇవన్నీ మీకు తెలిసినట్లయితే, డబ్బు నిర్వహణలో మీరు చాలా గొప్ప నిపుణులు! దీనిని మీరు అలవాటు చేసుకున్నట్లుగానే, మీ కుటుంబసభ్యులకు కూడ అలవాటు చేయాలి.





Owned, Published by K.R. NAGARAJAN, Published from 10, Sengunthapuram Mangalam Road, TIRUPUR - 641 604 & Printed by B. ASHOK KUMAR at RATHNA OFFSET PRINTERS, 40, Peters Road, Royapettah, Chennai - 600 014. Editor : T.J. GNANAVEL


RAMRAJ
VESTS
BRIEFS • TRUNKS
INNERS
FOR WINNERS

Registered with the Registrar of Newspapers for India under No.TNTEL/2017/74075. Day of Publishing 1st of every month.

